ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



16

భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం 9 ఆగస్టు 2017

జిల్లాలో పలుచోట్ల

భారీ వర్షం..

- పంటలకు ప్రాణం.. అన్నదాత మోములో ఆనందం
- కిన్నెరసాని నుంచి ఏడు వేల క్యూసెక్కుల నీరు విడుదల
- పెదవాగు గేటు ఎత్తివేత..



11

అలుగుపోస్తున్న టేకులపల్లి మండలం పారికలవాగు చెరువు



ఆపదలో..
ఆదివాసీ!

- ఇప్పటికీ దరిచేరని అభివృద్ధి ప్రణాళికలు
- ఇప్పుడు ఉనికి కోసమే పోరాడాల్సిన దౌర్భాగ్యం..!
- ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతంలో ఒరిగిందేంటి..?
- వీడని విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి వెతలు
- పోలవరంలో మునగనున్న అడవిబిడ్డల బతుకులు

అంతరిక్షంలోకి డజన్లకొద్దీ ఉపగ్రహాలను ప్రయోగిస్తున్న దేశం.. అడవి బిడ్డల బతుకులకు పట్టిన 'గ్రహణా'న్ని మాత్రం విడిపించలేకపోతోంది..! ఒకవైపు మైదాన ప్రాంతం అన్ని రంగాల్లో దూసుకుపోతుంటే.. మరోవైపు ఏజెన్సీ ప్రాంతం మనుగడ సాగించేందుకే అవస్థ పడుతోంది..!! అభివృద్ధి సంగతి అటుంచితే.. తన ఉనికిని కాపాడుకునేందుకు, చివరకు తాను బతికేహక్కును సాధించుకునేందుకే పోరాటం సాగించాల్సిన దుస్థితి నెలకొంది..!!! ఇదీ.. ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతంలో ఆదివాసీలకు ఒనగూరిన ప్రయోజనం..! ఇదీ.. ఘనతవహించిన పాలకుల జనరంజక పాలనకు నిదర్శనం..!! వారి చిత్తశుద్ధికి అసలు సిసలైన తార్కాణం..!!! - భద్రాచలం

16



నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



దక్షిణ గంగకు
తీరని బెంగ

గోదారి కన్నీరు-2

- గుక్కెడు నీరు.. గుప్పెడు విషం
- గోదావరిలో 95శాతం పీవోపీ గణపయ్య విగ్రహాల నిమజ్జనం
- మట్టి విగ్రహాల ప్రాధాన్యంపై ప్రచారం కరవు
- మొక్కుబడిగా వ్యవహరిస్తున్న అధికారులు

11

ప్రాణం తీసిన
క్రమబద్ధీకరణ



విలీన జాబితాలో పేరు లేదని ఆత్మహత్య చేసుకున్న నాగేశ్వరరావు (ఫైల్)

- 'విలీన' జాబితాలో పేరు లేదని ఓ కార్మికుడి మనస్తాపం
- కర్మాగారంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్య
- ఆందోళనకు దిగిన కార్మిక సంఘాలు.. పలు పార్టీల సంఘీభావం
- కేటీపీఎస్ వద్ద ఉద్రిక్తత



నాగేశ్వరరావు మృతదేహంతో కేటీపీఎస్ ఐదో దశ ఎదుట బైఠాయించిన కుటుంబసభ్యులు, కార్మిక సంఘాలు, విపక్షాల నాయకులు

6

కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణ జీవో పాల్వంచ కేటీపీఎస్‌లో అగ్గిరాజేసింది. విలీన జాబితాలో పేరు లేకపోవడంతో మనస్తాపం చెంది నాగేశ్వరరావు అనే కార్మికుడు ఐదోదశ వద్ద పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో పలు కార్మికసంఘాలు, విపక్షాల నేతలు భగ్గుమన్నారు. కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ బాధిత కుటుంబంతో కలిసి కర్మాగారం ఎదుట బైఠాయించారు. రాత్రి వరకూ ఆందోళన కొనసాగించిన వారు.. బుధవారం పాల్వంచ, కేటీపీఎస్‌లో విధుల బంద్‌కు పిలుపునిచ్చారు. - కేటీపీఎస్(పాల్వంచ)

అట్టుడికిన కేటీపీఎస్

- కార్మికుల ఆందోళన
- నేడు పాల్వంచ పట్టణ, కేటీపీఎస్‌లో విధుల బంద్‌కు విపక్షాల పిలుపు



కమిషనర్ షఫీఉల్లా

తారస్థాయికి...
పురపంచాయితీ!

మునిసిపల్ చైర్మన్ X కమిషనర్

- కౌన్సిల్ నుంచి మునిసిపల్ కమిషనర్ సరెండర్ వరకు వివాదం
- కుంటుపడిన కొత్తగూడెం 'పుర'పాలన

'గూడెం' పురపాలక పంచాయితీ తారస్థాయికి చేరినట్టు తెలుస్తోంది. ఇప్పటికే మునిసిపల్ చైర్మన్, కౌన్సిలర్లకు.. కమిషనర్‌కు మధ్య విభేదాలున్నాయని.. ఫలితంగా రూ.కోట్ల నిధులున్నా అభివృద్ధి శూన్యం.. అన్న చందంగా పాలన సాగుతోందని విమర్శలున్నాయి. ఈ క్రమంలో మరుగుదొడ్ల విషయంలో మునిసిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరించి.. లక్ష్యాన్ని పూర్తిచేయించకపోగా తప్పుడు లెక్కలతో మభ్యపెట్టినట్టు ఆరోపణలు రావడం.. ఆయనను డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సరెండర్ చేస్తూ ఆదేశాలివ్వడం చర్చనీయాంశమైంది. అయితే ఆ వేటు నుంచి తప్పించుకునేందుకు కమిషనర్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. - కొత్తగూడెం టౌన్

11


గెలుపు.. పరుగు తీసే..

పేదరికం ఆ చిన్నారుల సంకల్పాన్ని అడ్డుకోలేకపోయింది. ఇద్దరు ఆడపిల్లలు ఆ కుటుంబానికి క్రీడా ముత్యాలయ్యారు. అథ్లెటిక్స్‌లో ట్రాక్‌పై పలు విభాగాల్లో రాణిస్తున్నారు. దంగల్ సినిమాను తలపించేలా తండ్రి అన్నీ తానై తన ఇద్దరు కూతుళ్లను మేలిమి బంగారంగా తీర్చిదిద్దాడు. ఒక సాధారణ ఆటోడ్రైవర్‌గా తన జీవితాన్ని సాగిస్తూ ఇద్దరు కుమార్తెలకు నచ్చి, మెచ్చిన ఆటల్లో తనవంతు ప్రోత్సాహాన్నిస్తూ వారికి అన్నీ తానై మురిసిపోతున్నాడు.

– కొత్తగూడెం క్రైం

అథ్లెటిక్స్‌లో రాణిస్తున్న కొత్తగూడెం అక్కాచెల్లెళ్లు
ట్రేస్‌వాకింగ్‌లో ప్రతిభ చూపుతున్న సుస్మిత, సుష్మ

భద్రాద్రి కొత్తగూడెం జిలా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని మధుర బస్తీలో నివాసముండే దాసరి బాబులాల్, మణిలకు ఇద్దరు ఆడపిల్లలు. పేద కుటుంబానికి చెందిన బాబులాల్ ముగ్గురు అన్నదమ్ముల్లో మొదటివాడు. తండ్రి సంపాదించిన ఆస్తిలో ముగ్గురు అన్నదమ్ములు పంచుకోగా తన వాటా గా వచ్చిన చిన్నవాటి ఇంట్లో నివాసముంటూ ఆటోడ్రైవర్‌గా కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. తనకు తానుగా నేర్చుకున్న టైలింగ్‌ను ప్రవృత్తిగా ఉంటూ తన ఇద్దరు కుమార్తెలను జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీ లకు పంపుతున్నారు. తండ్రి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారిద్దరు పాల్గొన్న ప్రతీ పోటీలో పతకాల పంట పండిస్తున్నారు.



రేస్ వాకింగ్ చేస్తున్న సుష్మిత



కాలేజీ ఈవెంట్‌లో బహుమతి సాధించిన సుష్మిత



10కే రన్‌లో బహుమతి సాధించిన సుష్మ

గురువుల ఆశీస్సులతోనే పతకాలు: దాసరి సుష్మ

జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలంటే ఆ ఆటకు చెందిన గురువుల వద్ద శిక్షణ తప్పనిసరి. అథ్లెటిక్స్‌లో నాన్న ప్రోత్సాహంతో ప్రవేశించా. అక్కతో పాటే ప్రాక్టీస్ చేస్తుండటంతో మొదటగా పెద్దగా భయం కలగలేదు. ఉదయాన్నే అక్కతో పాటే గ్రౌండ్‌కు వెళ్లడం గురువు ఆనంద్ చెప్పిన వ్యాయామాలు చేయడం తరువాత రన్నింగ్, ట్రేస్‌వాకింగ్, లాంగ్‌జంప్, జావలిన్ త్రోలో నైపుణ్యం సాధించాను.

నాన్నతో మైదానానికి వెళ్లేవాళ్లం: దాసరి సుస్మిత

చిన్నతనంలో రోజు నాన్న ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో వాకింగ్‌కు వెళ్లేవారు. నేను చెల్లి నాన్నతో వెస్తామని అడిగేవాళ్లం. కాదనలేక రోజు తీసుకెళ్లేవారు. నన్ను చెల్లిని గ్రౌండ్‌కు పరిచయం చేసిన మొదటి గురువు మానాన్నే. ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌కు రోజు వస్తున్న మమ్మల్ని గమనించిన కోచ్ ఆనంద్ ట్రేస్ వాకింగ్, రన్నింగ్ చేయమని సలహా ఇచ్చారు.

నేను ఏం కావాలనుకున్నానో నా కూతుళ్లు చేసి చూపిస్తున్నారు: బాబులాల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం పట్టణంలో పేద కుటుంబానికి చెందిన మా కుటుంబంలో నేనే పెద్దవాణ్ని. ఇంటికి దగ్గరలోనే ప్రకాశం స్టేడియం గ్రౌండ్ ఉన్నా .. ఆర్థిక ఇబ్బందులతో ప్రాక్టీస్‌కు వెళ్లలేదు. నాన్న అకాలమరణంతో ఇంటి భారం మీద పడింది. దీంతో టైలింగ్ నేర్చుకుం టూ.. మధురబస్తీలో అమ్మతో పాటు చిన్న బడ్డీ దుకాణం పెట్టుకుని జీవనం సాగించాను. ఈ క్రమంలో క్రీడలు, వ్యాయమం లాంటివి వినడానికే తప్ప సమయంలేక, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏమీ సాధించలేదు. నా ఇద్దరు కుమార్తెలు సుస్మిత, సుష్మలు చిన్న వయస్సుల్లోనే క్రీడల పట్ల ఆసక్తి ఉండటంతో వారిని నేనే ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌కు తీసుకువెళ్లాను. చిరుప్రాయంలోనే అథ్లెటిక్స్‌లో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదుగుతుంటే ఒక తండ్రిగా ఎంతో గర్వంగా ఉంది.

సుస్మిత చదువుకొనసాగిందిలా..

- 10వ తరగతిని కొత్తగూడెం పట్టణంలోని శ్రీరామచంద్రా బాలికల ఉన్నత పాఠశాలలో చదివింది. 10వ తరగతి ఫలితాల్లో మొదటి స్థానంలో ఉత్తీర్ణురాలైంది.
- ఇంటర్‌ను కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి మహిళా జూనియర్ కళాశాలలో ఎంపీసీ గ్రూప్‌లో మొదటి స్థానంలో ఉత్తీర్ణురాలైంది.
- డిగ్రీ కొత్తగూడెం పట్టణంలోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో బీఎస్సీ (మాథ్స్)లో ప్రథమస్థానంలో ఉత్తీర్ణురాలైంది.

సుష్మ చదువుకొనసాగిందిలా...

- 10వ తరగతి కొత్తగూడెం పట్టణంలోని శ్రీరామచ్రందా బాలికల ఉన్నత పాఠశాలలో చదివింది. 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో స్కూల్ టాపర్‌గా నిలిచింది.
- ఇంటర్‌ను కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి మహిళా జూనియర్ కళాశాలలో ఎంపీసీ గ్రూప్‌లో ప్రథమస్థానంలో ఉత్తీర్ణురాలైంది.
- ప్రస్తుతం డిగ్రీ చదువుతోంది.

బడికెళ్లడానికి ఆరు కిలోమీటర్లు నడిచేవాణ్ని

బొమ్మెర్ల బాలకృష్ణ, ఎస్ఐ దుమ్ముగూడెం

ఇంటర్వ్యూ Interview



' ఆరుకిలోమీటర్లు నడిచి చదివిన శ్రమ వృథాకాలేదు. పేదకుటుంబం నుంచి వచ్చాను. ఒక ఎకరం సొంత పొలం ఉంది. నాన్న తాళ్లు గీసి చదివించారు. తొలినాటి నుంచి చదువుల్లో మొదటిశ్రేణిలో ఉండేవాడిని. మెరిట్ విద్యార్థిని కావడంతో ఇంటర్, డిగ్రీ చదువులు ప్రైవేటు కళాశాల్లో సైతం ఉచిత విద్య, వసతి పొందాను. అన్న, అక్కల మార్గదర్శకత్వంలో ముందుకు నడిచా. వారిద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా 2008లో ఒకేదఫా ఉద్యోగం సాధించడమే నాకు స్ఫూర్తి. ఎస్ఐ శిక్ష ణ న్యాయ విభాగంలో గోల్డ్‌మెడల్ లభించింది. ' అంటూ వివరించారు ఎస్ బొమ్మెర బాలకృష్ణ. 'ఆంధ్రజ్యోతి' పలుకరింపుతో ఆత్మీయంగా మాట్లాడారు. ఆ ముచ్చట మీకోసం..

– దుమ్ముగూడెం

గీత వృత్తి కుటుంబం మాది...

అమ్మ యాకమ్మ, నాన్న లక్ష్మయ్యలకు మేము ఇద్దరు అబ్బాయిలు, ఒక అమ్మాయి. మాది మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం చిన్ననాగారం గ్రామం. సొంత పొలం కేవలం ఎకరమే ఉండటంతో నాన్న తాళ్లు గీసి మమ్మల్ని చదివించడానికి ఎంతో శ్రమించారు.

నడిచి వెళ్లేవాడిని

ఐదో తరగతి వరకు చిన్ననాగారంలో, పది వరకు ఇనుగుర్తి ప్రభుత్వ పాఠశాలలో చదివా. రోజూ బడికి వెళ్లడానికి నడవాల్సి వచ్చేది. తొమ్మిదిలో నాన్న సైకిల్ కొనిచ్చారు. రోజు ఆరు కిలోమీటర్లు అలా వెళ్లేవాడిని.

'పది'లో మండల టాపర్‌ను..

మహబూబాబాద్ ఎస్‌వీ కళాశాలలో ఇంటర్, హన్మకొండ వాగ్దేవి కళశాలలో డిగ్రీ, పీజీ ఉస్మానియాలో చదివాను. పదోతరగతిలో మండల టాపర్, ఇంటర్‌లో 94శాతం మార్కులు సాధించాను. ఉద్యోగం వచ్చాక 2014లో రమ్యతో వివాహమైంది.

ప్రముఖుల ఆదర్శంతో..

నేను చదివిన పాఠశాల నుంచి ఎంతో మంది ప్రముఖులున్నారు. వీరిలో రాములు ఐసీఎస్, వాలీబాల్ ఇండియన్ కెప్టెన్ నారాయణలను ఆదర్శంగా తీసుకొన్నాను. హన్మకొండ కళాశాలలో రాజయ్య సారు ఆలోచనలు, మార్గనిర్దేశకం నాకెంతో ప్రయోజనకరమైనాయి.

భక్తుల కొంగుబంగారం తీర్థాల సంగమేశ్వరుడు

ఖమ్మం రూరల్: కోరిన కోర్కెలు తీరుస్తూ భక్తులు కొంగుబంగారంగా విరాజిల్లుతున్నాడు రూరల్ మండలం తీర్థాల సంగమేశ్వరుడు. కొన్ని వందల ఏళ్లక్రితం తీర్థాల గ్రామంలో కొలువైన పరమశివుడికి ప్రతీ ఏడాది శివరాత్రి పర్వదినంనాడు ఆలయంలో పెద్ద ఎత్తున జాతర నిర్వహిస్తారు. ఈజాతరకు జిల్లాతోపాటు ఇతర జిల్లాలనుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున వచ్చి మొక్కులు చెల్లించుకొంటారు. ఇక్కడ ఉన్న నదులు కలిసి త్రివేణిసంగమంలో (మునిగి) స్నానమాచరించి స్వామివారిని దర్శించుకొంటే సకల రోగాలు వెంటనే నయమైపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దీంతో ఈ ఆలయంకు పెద్ద ఎత్తున వచ్చిస్వామివారికి మొక్కులు చెల్లించుకుంటారు. ఎక్కడా లేనివిధంగా ఈ ఆలయంలో శివరాత్రి పర్వదినాన శివుడికి, గంగా పార్వతిలతో స్వామివారికి కల్యాణం జరిపించడం విశేషం.



పదిమంది సిబ్బంది ఉంటే పీఎఫ్ పరిధిలోకి..

కేటీపీఎస్(పాల్వంచ): ఉద్యోగ విరమణ చేసిన కార్మికులకు వృద్ధాప్యంలో కొంత ఆర్థిక వెసులు బాటు కల్పించాలనే లక్ష్యంతో గ్రాట్యుటీ చెల్లింపు చట్టాన్ని రూపొందించారు. సుదీర్ఘ కాలం సంస్థ ప్రగతికి సేవలందించిన కార్మికులకు యాజమాన్యం కృతజ్ఞతా పూర్వకంగా ఇచ్చే ప్రతిఫలమే గ్రాట్యుటీ 1999ఫిబ్రవరి 1వతేదీన, తర్వాత ఉద్యోగంలో చేరిన ఈపీఎఫ్ చట్టం 1952అండ్ పెన్షన్ స్కీం 1995పరిధిలోకి వస్తారు. అట్టి వారందరికీ గ్రాట్యుటి చట్టం 1972అమలు జరుపుతూ ట్రాన్స్‌కో టీవోవో నెంబర్ 85ద్వారా ఉత్తర్వులు జారి చేసింది. 10మంది లేదా అంతకన్న ఎక్కువమంది పనిచేసే దుకాణాలు ఇతర సంస్థలు అన్నింటికి ఈచట్టం వర్తిస్తుంది. ఒకసారి గ్రాట్యుటీ చట్టం వర్తింప చేసిన తర్వాత ఉద్యోగుల సంఖ్య 10కితగ్గినా వారికి గ్రాట్యుటీ చట్టం అమలు పర్చాల్సిన బాధ్యత యాజమాన్యానికే ఉంది. ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు వేరే విధమైన గ్యాట్యూటీ పథకం అమలు పరిచే సందర్భంలోనూ ఏ సంస్థ అయినా గ్రాట్యుటీ చట్టం 1972కంటే అధిక ప్రయోజనాలు చేకూర్చుతుందని ప్రభుత్వం భావించిన సందర్భంలోనూ ఈచట్టంనుంచి మినహాయింపు ఇవ్వవచ్చు.



మినీ లోకం



మీ పార్టీకే ఓటేశాం..
సాక్ష్యంగా ఒక సెల్ఫీ కూడా
తీసుకుంటాం సార్!

జియోట్యాగింగ్‌లో జిల్లా ప్రథమస్థానం

● కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు
● హరితహారం, మిషన్‌భగీరథలపై చీఫ్ సెక్రటరీ సమీక్ష

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: హరితహారం జియో ట్యాగింగ్‌లో జిల్లా రాష్ట్రంలోనే 75శాతంతో ప్రథమస్థానంలో ఉందని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం సాయంత్రం హరితహారం, మిషన్‌భగీరథలపై రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ఆర్‌పీ. సింగ్ వివిధ జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హరితహారానికి జిల్లా అన్ని విధాలుగా సానుకూలంగా ఉన్నట్లు వివరించారు. 1.60కోట్ల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకుని 1. 5కోట్ల మొక్కలు నాటి 69శాతంతో ఉన్నామన్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటడమే కాక ట్రీగార్డులను సైతం రక్షణకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అర్బన్ పార్కు, స్మృతివనంల్లో మొక్కలు నాటేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. లక్ష్యాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ విరివిగా నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, చెరువులు, కట్టల వెంట మొక్కలు నాటిస్తున్నామన్నారు. అనంతరం మిషన్ భగీరథ పనులపై సమీక్షించారు. భగీరథ పైపులైన్ నిర్మాణం జిల్లాలో శర వేగంగా కొనసాగుతోందన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఎం. రాంకిషన్, జిల్లాగ్రామీణాభివృద్ధి అధికారి జగత్‌కుమార్‌రెడ్డి, డీఎఫ్‌వో రాంబాబు, డీఎస్పీ సురేందర్‌రావు, ఆర్‌డబ్ల్యుఎస్ గ్రిడ్ నళిని,ఎక్సైజ్ సూపరింటెండెంట్ నర్సింహారెడ్డి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.





వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌తో సమీక్షిస్తున్న సీఎస్. సింగ్, మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, జేసీ

విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీయాలి

రాష్ట్ర పరిశీలకుడు వెంకటరెడ్డి

కొత్తగూడెంఅర్బన్: విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీయాలని హెచ్‌ఎంల వర్క్‌షాప్ రాష్ట్ర పరిశీలకుడు వై.వెంకటరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కొత్తగూడెంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారులకు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్య పరిశీలకుడిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపాఠశాలలో ప్రారంభ పరీక్షలు నిర్వహించి కనీస సామర్థ్యాలు లేని విద్యార్థులు గుర్తించాలన్నారు. వారిని రెండు గ్రూపులుగా విభజించాలని సూచించారు. ప్రతి రోజు 6, 7, 8 పీరియడ్స్‌లో 3 ఆర్ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ పథకం 60 రోజుల పని దినాలపాటు కొనసాగించాలని, మొదటి దశలో విద్యార్థులు 80శాతం కనీస సామర్థ్యాలు సాధించాలని కోరారు. అనంతరం డీఈఓ హయగ్రీవాచారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 3 ఆర్, లిప్ ప్రోగ్రామ్‌లను ప్రతి పాఠశాలల్లో అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు టైమ్ టేబుల్ ప్రకారం ఆయా సబ్జెక్టు టీచర్లతోపాటు ఇతర టీచర్లు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమానికి కోర్సు డైరెక్టర్‌గా ఎస్. మాధవరావు వ్యవహరించారు.

ఏ-గ్రేడ్ ధాన్యం రూ.1590

● కనీసమద్దతు ధర ప్రకటించిన ప్రభుత్వం
● జిల్లా సంయుక్త కలెక్టర్ రాంకిషన్

ఆంధ్రజ్యోతి,కొత్తగూడెం: ఖరీఫ్ సీజన్ (2017-18)లో ధాన్యం మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు సంయుక్త కలెక్టర్ రాంకిషన్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏగ్రేడ్ ధన్యానికి క్వాంటా కనీస మద్దతు ధర రూ.1590గా, సాధారణ రకానికి రూ. 1550గా నిర్ణయించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఇతర వివరాలకు తమ సమీపంలో ఉన్న మార్కెటింగ్ వ్యవసాయ అధికారులను సంప్రదించాలని జేసీ సూచించారు.

'బీటీపీఎస్‌లో నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి'

మణుగూరు రూరల్: పినపాక నియోజకవర్గంలోని మణుగూరు-పినపాక మండలాల సరిహద్దుల్లో నిర్మిస్తున్న భద్రాద్రి ధర్మల్ పవర్ స్టేసన్‌లో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు రుద్ర వెంకట్ డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు.

సినిమాలు

మణుగూరు

- సత్యభాస్కర నక్షత్రం
- సీతారామ ఫిదా

మణుగూరు మండల అధికారుల సమాచారం

తహసీల్దార్	9849 906092
ఎంపీడీవో	9440 906948
ఎంఈవో	9440 890114
వ్యవసాయాధికారి	7288 894259
డీఎస్పీ	9440 795326
సీఐ	9440 795327
ఎక్సైజ్ సీఐ	9440 902685
విద్యుత్ ఏడీఈ	9440 811536
విద్యుత్ ఏఈ	9440 811555
ఇరిగేషన్ ఏఈ	9701 362564
పీఆర్ ఏఈ	9492 960748
టెలికం ఏఈ	9440 326999
వైద్యాధికారి	9550 791319
పశువైద్యాధికారి	9866 341589
ఆర్టీసీ డీఎం	7382 825963
ఐకేపీ ఏపీఎం	9704 789728

ఎప్పటికి మారేను..?

● ప్రభుత్వ భవనాలపై ఇప్పటికీ పాత జిల్లా, మండలాల పేర్లే ● పట్టించుకోని అధికారులు

కరకగూడెం: జిల్లాలు, మండలాలు మారినా.. కరకగూడెం అధికారులకు పట్టినట్టు లేదు. ఇప్పటికీ అనేక ప్రభుత్వ భవనాలపై పాత జిల్లా, మండలాల పేర్లే దర్శనమిస్తుండటం ఇందుకు నిదర్శనం. పరిపాలనా సౌలభ్యం కోసం ప్రభుత్వం నూతనంగా జిల్లాలు, మండలాలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగానే ఏజెన్సీ ప్రాంతాన్ని విడదీసి.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాగా ఏర్పాటుచేసింది. దాంతో పాటే.. పినపాక మండలంలో ఉన్న కరకగూడేన్ని మండలంగా ఏర్పాటుచేసింది. ఇది జరిగి తొమ్మిది నెలలు గడుస్తోంది. అయినా.. కరకగూడెం అధికారులు మాత్రం ఇంకా పాత జిల్లా, మండలాల్లోనే ఉన్నామన్న భ్రమలో ఉన్నట్టు కనిపిస్తోంది. ఎక్కడో మారుమూల గ్రామాల్లో అయితే ఏమో అనుకోవచ్చు కానీ.. సచివాలయంగా పిలుచుకునే మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంపై పేరే మార్చకపోవడం విశేషం. దాంతోపాటు.. ప్రభుత్వ వైద్యశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, బోర్డులపై అనేక చోట్ల పాత జిల్లా, మండలాల పేర్లు కనబడుతున్నాయి. మండల అధికారులు ఉండే కేంద్రంలోనే ఇలా ఉంటే ఎలా అన్న ప్రశ్న ఉదయిస్తోంది. నిత్యం అటుగా తిరిగే అధికారులకు బోర్డులు కనపడటం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పదే పదే గుర్తుచేస్తే తప్ప జిల్లా, మండలం మారిన విషయం అధికారులకు గుర్తుండటం లేదా అన్న సంశయం వెన్నాడుతోంది. బోర్డులు మారని విషయాన్ని గతంలోనూ 'ఆంధ్రజ్యోతి' అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. అప్పుడు కొన్ని పేర్లు మార్చిన అధికారులు మరికొన్నింటిని అలాగే వదిలేవరు. ఈ పేర్లు ఎప్పటికి మారేను అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా బోర్డులు మార్చాలని కోరుతున్నారు.



సచివాలయం బోర్డు మారని దృశ్యం



అంగన్‌వాడీ కేంద్రంపైనా పాత మండలమే..


పాఠశాల బోర్డుపై ఇంకా ఖమ్మం జిల్లానే


నియోజక వర్గ అభివృద్ధికి రూ.380 కోట్లు: ఎమ్మెల్యే

మణుగూరు: పినపాక నియోజక వర్గ అభివృద్ధికి రూ.380 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం స్థానిక టీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన ఆ వివరాలు వెల్లడించారు. ప్రస్తుతం నియోజక వర్గంలో రహదారులు, ప్రాజెక్టులు తదితర అభివృద్ధి పనులకు రూ.380కోట్లు మంజూరయ్యాయని.. త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి.. పనులు ప్రారంభిస్తామన్నారు. కరకగూడెం మండలం వట్టివాగు ప్రాజెక్టు భూమి సేకరణకు రూ.3.73 కోట్లు మంజూరయ్యాయన్నారు. పినపాక మండలంలోని పులుసు బొంత ప్రాజెక్టుకు రూ.వంద కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. అశ్వాపురం-కొమ్ముగూడెం బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.77 లక్షలు, మణుగూరు మండలంలో ముత్యాలమ్మనగర్-మద్దులగూడెం వరకు బీటీ నిర్మాణానికి రూ.97లక్షలు మంజూరయ్యాయన్నారు. గుండాల-పసర బీటీ రోడ్డుకు రూ.35కోట్లు, వీరాపురం-గుండాల వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.75 కోట్లు, పినపాక మండలంలో భట్టుపల్లి-మామకన్ను వరకు 40 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.వంద కోట్లు, కృష్ణసాగర్-పాండురంగాపురం వరకు బీటీ నిర్మాణానికి రూ.15 కోట్లు, అనిశెట్టిపల్లి - ఆళ్లపల్లి వరకు డబుల్ లైన్ బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.75 కోట్లు, ఆనంతోగు- కాసినపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.15 కోట్లు మంజూరయ్యాయన్నారు. మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయయన్నారు. సమావేశంలో ఏఎంసీ డైరెక్టర్ విజయనిర్మల, మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, వలసాల వెంకటరామారావు, కార్యదర్శులు మాదాడి రాజేష్, నాగకృష్ణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం

అశ్వాపురంలో భారీ వర్షం

అశ్వాపురం: మండలంలో సోమవారం రాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు భారీ వర్షం కురిసింది. పలు వాగులు, వంకలు పొంగి ప్రవహించగా చెరువులు, కుంటల్లోకి భారీగా నీరు చేరింది. మండల వ్యాప్తంగా 104.3 మి.మీ. వర్షపాతం నమోదైంది. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఈ ఏడాది ఇదే పెద్ద వర్షం కావడంతో ఆకాశవాయి కింద కుంటల కింద నాట్లు తీసుకునేందుక ఉరైతులు దమ్ములు చేసుకుంటున్నారు. భారీ వర్షం కురియడంతో గొందిగూడెం ఇసుక వాగు, తుమ్మల చెరువు, లోతువాగులు పొంగిప ప్రవహించాయి. తుమ్మల చెరువు ఆయకట్టు పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో నాట్లు వేసేందుకు రైతులు సన్నద్ధమయ్యారు. చిన్న చిన్న చెరువులు, కుంటలు నీటితో కళకళలాడుతున్నాయి.


నిండిన చెరువు

గడ్డంపల్లిలో వైద్య శిబిరం

పినపాక: పినపాక వైద్యాధికారి సుధీర్‌నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని గడ్డంపల్లి గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మొబైల్ టీం మెడికల్ అధికారి శ్రీధర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్త నమనాలు సేకరించారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో ధనలక్ష్మి పాల్గొన్నారు.

'రాష్ట్రంలో కుటుంబ పాలన'

సారపాక: కుటుంబ పాలన సాగిస్తూ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ సర్వనాశనం చేశారని కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎడమకంటి రోశిరెడ్డి అన్నారు మంగళవారం ఆయన స్వగృహంలో విలేకరులతో ఎన్నో ఆశలతో ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఒనగూరిందేమీ లేదన్నారు. మాటలతో ప్రజలను మభ్య పెడుతున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలు ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే వారిని తీవ్ర పదజాలంతో దూషించడం సరి కాదన్నారు. సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు.

రైతులు అభివృద్ధికే 'రైతు బంధు'

● వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయనిర్మల

బూర్గంపాడు: రైతుల అభివృద్ధికే ప్రభుత్వం రైతు బంధువు పథకాన్ని ప్రవేశపెట్టిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సూరపాక విజయనిర్మల అన్నారు. బూర్గంపాడులోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువ ధర ఉన్నప్పుడు దళారుల బారిన పడకుండా రైతు బంధువును ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి నిర్మల పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విజయనిర్మల

కాంట్రాక్టు కార్మికుల ధర్నా

మణుగూరు: పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ.. కాంట్రాక్టు కార్మికులు మంగళవారం మునిసిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బండి రాజేష్ మాట్లాడుతూ.. జీతాలు చెల్లించకపోతే వారు ఎలా బతకాలని ప్రశ్నించారు. మూడు నెలల వేతనాలు రాకపోవడంతో వారు అవస్థలు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు నాగేశ్వరరావు, నర్సయ్య, రమాదేవి, రాధ, రాణి, పద్మ, నర్సింగరావు, చంద్రయ్య పాల్గొన్నారు.


ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

రామయ్యకు 99 గ్రాముల బంగారు బిస్కెట్ బహూకరణ

భద్రాచలం: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామికి హైదరాబాద్‌కు చెందిన పి.రవీంద్రుడు 99 గ్రాముల బంగారు బిస్కెట్‌ను అందజేశారు. ఈ మేరకు దేవస్థానం పర్యవేక్షకులు భవానీరామకృష్ణకు లాంఛనంగా బంగారు బిస్కెట్లను అందజేశారు. కాగా ఈ బంగారు బిస్కెట్ విలువ సుమారు రూ.మూడు లక్షలు ఉంటుందని అంచనా.



బిస్కెట్‌ను అందజేస్తున్న దృశ్యం

సినిమాలు

భద్రాచలం

- ఉదయభాస్కర్ ఫిదా
- విజయభాస్కర్ మాయామాల్
- గోపాలకృష్ణ గౌతమ్ నంద
- శివం (సారపాక) ఫిదా

దుమ్ముగూడెం అధికారుల సమాచారం

తహసీల్దార్	: 7680026361
ఎంపీడీఓ	: 9440906956
ఎస్ఐ	: 9440795307
ఎంఈఓ	: 9912170410
రేంజిఅధికారి	: 9440810347
విద్యుత్‌శాఖ ఏఈ	: 9440811554
మండల ఏఓ	: 7288894265
పీఆర్ జేఈ	: 9440564966
ఈఓఆర్డీ	: 9492091891
ఎక్సైజు సీఐ	: 9440902683
వెటర్నరీ వైద్యుడు	: 9704068729
దుమ్ముగూడెం పీహెచ్‌సీ	: 9989027131
నరసాపురం పీహెచ్‌సీ	: 8977425496
పర్ణశాల పీహెచ్‌సీ	: 9963300896
తాలిపేరు డీఈ	: 7075238444
ఇరిగేషన్ ఏఈ	: 9100040649
టెలికాం ఏఈ	: 9441558855

దమ్ము లేపుతున్నారు..

- రహదారులపై యథేచ్ఛగా కేజ్‌వీల్స్ ట్రాక్టర్లు
- అమలుకాని నిబంధనలు



రహదారి పై కేజ్‌వీల్స్ ట్రాక్టర్

దుమ్ముగూడెం: నిబంధనలకు విరుద్ధంగా రహదారులపై తిరుగుతున్న ట్రాక్టర్ల దూకుడుకు అడ్డుకట్టవేయడంలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేజ్‌వీల్స్(దమ్ముచక్రాల)తో రహదారులపై ట్రాక్టర్లు తిరిగితే సహించం.........పట్టుకొని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామనే అధికారుల హెచ్చరికలు ఆచరణ రూపం దాల్చడం లేదన్న విమర్శలున్నాయి. వ్యవసాయ సీజనులో ట్రాక్టరు యజమానుల భాద్యతా రాహిత్యంతో రూ. కోట్లాది నిధులతో నిర్మించిన రహదారులు నాశనమౌతున్నాయి.. ఆర్అండ్‌బీ, పోలీసుశాఖల పర్యవేక్షణ కొరవడడంతో నూతనంగా నిర్మించిన రహదారుల దీర్ఘకాలిక మన్నికకు విఘాతం కలుగుతోంది. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు కనుమరుగౌతున్న నేటి కాలమాన పరిస్థితుల్లో......ఉన్న ఆ కొద్దిపాటి నాణ్యత బాధ్యరాహిత్యానికి బలౌతోంది. మండలంలోని పలు అంతర్గత, స్థానిక ప్రధాన బీటీ, సీసీ రహదారులను రూ.కోట్లాది ప్రభుత్వ నిధులతో నిర్మించారు. అయితే తే సామాజిక, వ్యక్తిగత భాద్యతలు మరవడంతోపాటు, చట్టాలను అపహాస్యం చేస్తూ మండలంలోని పలుప్రాంతాల్లోని ట్రాక్టర్ల యజమానులు పొలం దమ్ము కోసం ఇనుపచక్రాలు తగిలించిన ట్రాక్టర్లను యదేచ్ఛగా ప్రధానరహదారులపై తిప్పుతూ వాటిని ధ్వంసం చేస్తున్నారు. లక్ష్మీనగరం-లక్ష్మీపురం, చర్ల-దుమ్ముగూడెం ప్రధానరహదారి, చినబండిరేవు, పెదనల్లబల్లి-గొరారం, ఆర్లగూడెం, లచ్చిగూడెం, నరసాపురం-సింగారం, తదితర ప్రాంత ప్రధాన, స్థానిక రహదారులపై ఈ తరహాలో ఎక్కువగా సంచరిస్తుంటాయి. దీంతో రహదారులపై వేసిన బీటీ క్రమేణా పెచ్చులూడిపోయి త్వరితగతిన మరమత్తులకు గురవుతున్నాయి. పొలం దమ్ముచేస్తున్న సమయంలో మాత్రమే ఇనుపచక్రాలను వినియోగించాల్సి ఉండగా.. రహదారులపై నుంచి తీసుకెళుతుండటం ఇబ్బందికరంగా మారింది. ప్రతీ వ్యవసాయసీజనులో పొలాలు, రహదారులు అనే తేడాలేకుండా నిబంధనలకు విరుద్ధంగా కేజ్‌వీల్స్(దమ్ముచక్రాల)తోనే పలు ట్రాక్టర్లు సంచరిస్తుండటం గమనార్హం. గ్రామాల్లోని గ్రావెల్ రహదారుల విషయం మరీ అధ్వానంగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న ట్రాక్టర్లపై ఏళ్లతరబడి ఎటువంటి పోలీసు చర్యలు లేకపోవడంతో వారి దుందుడుకు చర్యలకు అడ్డుకట్టపడడం కష్టంగా మారింది. ట్రాక్టరు యజమానులకు అవగాహన కల్పించాల్సిన అధికారులు విస్మరిస్తున్నట్లు కనబడుతోంది.



ధ్వంసమైన రహదారి

కమిటీలతో ప్రయోజనం!

రహదారుల పరిరక్షణకు పోలీసు, ఆర్అండ్‌బీ శాఖల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీల వారీగా కమిటీలు వేస్తే ప్రయోజనం కలిగే అవకాశముంది. ఘర్షణలు తలెత్తుతాయనే భయంతో రహదారులపై నిబందనలకు విరుద్ధంగా సంచరిస్తున్న ట్రాక్టర్ యజమానులను ప్రశ్నించడానికి స్థానికులు భయపడుతున్నారు. అధికారులకు సమాచారమందించే వారికి భద్రత కల్పించాల్సి ఉంది. నిబందనలకు విరుద్ధంగా తిరిగిన ట్రాక్టరు యజమానులపై కేసులు పెట్టి జరిమానాలు విధిస్తే కొంతమేర ప్రయోజనం కలిగే అవకాశముంది. రహదారుల పరిరక్షణకు కొంతకాలంపాటు పూర్తిస్థాయిలో రెండుశాఖలు దృష్టిసారిస్తే ఉపయోగముంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమాలు చేపడితే.. వీటి సంచారం తగ్గుముఖం పడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రహదారుల భద్రతను కాపాడాల్సిన అధికారులు ఈ విషయాలపై దృష్టిసారించాల్సిన అవసరముందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

ఎస్ఐ ఏమంటున్నారు..

ఇప్పటికే నాలుగు కేసులు నమోదు చేశాము. దొరికితే కేసుతోపాటు రూ.వెయ్యి జరిమానా విధిస్తున్నాం. కమిటీలు వేశాము. ఇకపై మరింత అవగాహన కల్పించేలా ప్రయత్నిస్తానని ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు.

'పాత పింఛన్ విధానాన్నే అమలు చేయాలి'

చర్ల: రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు పాత పింఛన్ విధానాన్నే అమలు చేయాలని కోరుతూ.. ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో చర్లలో ర్యాలీ నిర్వహించారు. పాత పింఛన్ విధానాన్నే అమలు చేయాలని కోరారు. అనంతరం చర్ల డిప్యూటీ తహసీల్దార్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మురళీమోహన్, పీవీ రమణ, శ్రీనివాసరావు, నర్సింహారావు, బాలకృష్ణ, యాదగిరి, వెంకటేశ్వర్లు, నాగేశ్వరావు, లక్ష్మీపతి, దేవమణి, కృష్ణవేణి, సావిత్రి, వరలక్ష్మి, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

సీఐటీయూ నిరసన ర్యాలీ

భద్రాచలం: కార్మిక సంఘాల పోరాటాలు, సమ్మెలపై ముఖ్యమంత్రి కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సీఐటీయు భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నోటికి నల్ల రిబ్బను కట్టుకొని నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎంబీ నర్సారెడ్డి, వై.వెంకటరామారావులు మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయు నాయకులు లక్ష్మణ్, ముత్యాలు, ఎ.రత్నం, రాజు, కొండలరావు, ఆదినారాయణ, రమేష్, వెంకన్న పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

'వ్యాక్సినేషన్‌ను విజయవంతం చేయాలి'

- డీఎంహెచ్‌వో దయానంద స్వామి

భద్రాచలం: భద్రాచలం డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉన్న పిల్లలకు తట్టు, రుబెల్లో టీకాలు వేయడ ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి దయానంద స్వామి కోరారు. మంగళవారం ఐటీడీఏ సమావేశం హాల్లో భద్రాచలం డివిజన్‌లోని చర్ల, సత్యనారాయణపురం, పర్ణశాల, నర్సాపురం పీహెచ్‌సీ పరిధిలోని 75 మంది ఏఎన్ఎంలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. పిల్లలకు తట్టు రుబెల్లో వ్యాక్సిన్ క్యాంపెయిన్‌ను విజయవంతం చేయడానికి సిబ్బంది పాటించవలసిన విషయాలపై డా. నరేష్‌కుమార్ సుదీర్ఘంగా వివరించారు. ఈ నెల 17 నుంచి సెప్టెంబరు 25 వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. పి.వినోద్, ఆర్బీఎస్కే కో-ఆర్డినేటరు నాగభూషణం, కృష్ణయ్య, దుర్గారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దృశ్యం

చర్లలో..

చర్ల: నులిపురుగు నివారణ మందు, మిజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌పై పెద్దమిడిసిలేరు, చిన్న మిడిసిలేరు పాఠశాల విద్యార్థులకు సత్యనారాయణపురం వైద్యులు డాక్టర్ మణికంఠా రెడ్డి మంగళవారం అవగాహన కల్పించారు. ఈ నెల 10 వతేదీన 1 నుంచి 19 సంవత్సరాల విద్యార్థులు నులిపురుగుల నివారణ మందు తప్పకుండా వేసుకోవాలన్నారు. అలాగే ఈ నెల 17న 9 నెలల నుంచి 15 సంవత్సరాల వారు మిజిల్స్ రూబెల్లా వ్యాక్షిన్‌ను కూడా వేయించు కోవాలన్నారు. ఈ మందులు తీసుకోవడం వలన విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో సత్యనారాయణ పురం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

దుమ్ముగూడెం: మండలంలోని ములకపాడు ప్రధానరహదారిపై డీవైఎఫ్ఐ, ఐద్వాల ఆధ్వర్యంలో మంగళవారం కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. గ్యాస్ సబ్సిడీ ఎత్తివేతను ఉపసంహరించుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ, ఐద్వా నాయకులు యలమంచి వంశీ, సాయిరెడ్డి, సర్వర్ పాషా, ఉపేందర్, అన్వర్, ఏసురాజు, తులసరాజు, మర్మం సుజాత, కెపద్మ, లక్ష్మి, సుశీల, రాశి, తిరుపతమ్మ పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

ఎంఆర్‌పీఎస్ ర్యాలీ

దుమ్ముగూడెం: మాదిగ ఉపకులాల వర్గీకరణ కోరుతూ రాజకీయ అఖిలపక్షం ఢిల్లీపార్లమెంట్‌లో డిమాండ్ చేయాలని కోరుతూ.. ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ లక్ష్మణ్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఎస్సీ వర్గీకరణపై బీజేపీ ప్రభుత్వం మాట తప్పిందని విమర్శించారు. కార్యక్రమంలో తిరుపతి, కమలాకర్, మల్లూరు తదితరులున్నారు.

పనులు నత్తనడక నడిస్తే ఎలా: ఆర్డీవో

దుమ్ముగూడెం: పనులు నత్తనడకన నడిస్తే ఎలా అని ఆర్డీవో శివనారాయణరెడ్డి అసహనం వ్యక్త పరిచారు. తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. భూపట్టాదారులు, అనుభవదారుల్లో మృతులుంటే గుర్తించడంలో అలసత్వం వహిస్తున్నారని, సర్వేలో పురోగతి కనబడడం లేదని అన్నారు. పనులు వేగవంతంగా జరగాలని ఆదేశించారు. రామారావుపేట గ్రామపంచాయతీ రేగుబల్లిలో డబుల్‌బెడ్‌రూం నిర్మాణానికి సర్వే నెం.3లో మూడెకరాల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మణ్‌సింగ్, డీటీ సునీత, గిర్దావరు సాయిబాబు పాల్గొన్నారు.

అక్రమార్కులపై పీడీయాక్టు

- రుణఅక్రమాల్లో మరో 11మంది అరెస్ట్
- ఇతర ప్రాంతాల నుంచీ ఫిర్యాదులు
- పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్

సత్తుపల్లి: నకిలీ, ఫోర్జరీ పాస్‌పుస్తకాలతో రుణాలు పొందిన ఘటనలో ఇప్పటి వరకూ 20మందిని అరెస్టు చేశామని, మరో11 మందిని మంగళవారం అరెస్టు చేశామని ఖమ్మం పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ పేర్కొన్నారు. అక్రమార్కులందరిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. మంగళవారం ఆయన సత్తుపల్లి పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఐవోబీ, సిండికేట్, ఆంధ్రాబ్యాంకు, యూనియన్ బ్యాంకులతో పాటు ఎస్‌బీఐ (ఏడీబీ)లలో డాక్యుమెంట్లు పరిశీలన సందర్భంగా నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్లు వెలుగు చూశాయన్నారు. ఇప్పటి వరకూ మొత్తం 34 మంది నిందితులను గుర్తించామని, వీరిలో 31మందిని అరెస్టు చేసినట్లు చెప్పారు. దర్యాప్తు కొనసాగుతోందని, ఐవోబీకి సంబంధించి విజిలెన్స్ బృందం తమను సంప్రదించిందన్నారు. ఈ కేసులో వారి సహకారం కూడా తీసుకుంటామన్నారు. జిల్లాలో ఇతర డివిజన్ల నుంచి ఈ తరహా అక్రమాలపై ఫిర్యాదులు అందుతున్నాయని, అక్కడా దర్యాప్తు చేస్తామని సీపీ చెప్పారు.





మాట్లాడుతున్న పోలీస్ కమిషనర్‌తఫ్సీర్ ఇక్బాల్, స్వాధీనం చేసుకున్న నకిలీ పాస్‌పుస్తకాలు, స్టాంపులు

11 మంది అరెస్టు

ఈకేసులో మంగళవారం 11 మందిని అరెస్టుచేసినట్లు పోలీస్ కమిషనర్ చెప్పారు. దమ్మపేట మండలానికి చెందిన చిన్నంశెట్టి నగేష్ (ముష్టిబండ), ముదగొండ్ల రాజశేఖర్ (మందలపలి), బొబ్బిలి వెంగళరావు (ముష్టిబండ), బొబ్బిలి జగన్నాధం (ముష్టిబండ), ఎలికే హరిబాబు (వెంకటాద్రిగూడెం)అంకిత రామకృష్ణ (మల్కారం), మారుతి బుచ్చిబాబు (పట్వారీగూడెం), సత్తుపల్లి మండలానికి చెందిన ఎస్‌కే.రజాక్ (కాకర్లపల్లి), ఎస్‌కే.మున్వర్‌పాషా (సత్తుపల్లి), కనకం సుందరరావు (సత్తుపల్లి), పిన్నబోయిన కొండబాబు (సత్తుపల్లి) అరెస్టయిన వారిలో ఉన్నారు. వీరిపై 420, 465, 466, 468, 471, 472, 474, 476, 409, 120(బి)సెక్షన్ల కింది కేసు నమోదు చేశారు. వీరి నుంచి కంప్యూటర్లు, ల్యాప్‌ట్యాప్, స్కానర్లు, జిరాక్స్ మిషన్, నకిలీ పాస్‌పుస్తకాలు, నకిలీ మీసేవా పహణీలు, ఖాళీ పహణీలు, స్టాంపులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

రైతులను కూడా విచారిస్తాం

నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్లతో రుణాలు పొందిన రైతులందరినీ విచారిస్తామని సీపీ తఫ్సీర్ ఇక్బాల్ చెప్పారు. వారిని కేటగిరీల వారిగా విభజిస్తామని, అవసరమైతే వారిపై కూడా కేసులు పెడతామన్నారు. దళారులు, బ్యాంకర్ల మధ్య మోసపోయిన రైతులు ఎవరైనా ఉన్నారా అనేది కూడా తేలుస్తామన్నారు. ఒకటికి మించి బ్యాంకుల్లో ఉద్దేశ్యపూర్వకంగా రుణాలు పొందిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉద్దేశ్యపూర్వకంగా, అలవాటుగా నేరం చేసినట్లు స్పష్టమైతే రైతులు కూడా చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. బ్యాంకు విజిలెన్స్ సహకారం తీసుకొని ఈ రకంగా నేరాలకు పాల్పడిన రైతులను గుర్తిస్తామన్నారు.

పోలీసు అధికారులకు అభినందనలు

ప్రతిష్టాత్మకమైన ఈ కేసును సకాలంలో చేధించి నిందితులను వెంటనే గుర్తించి అరెస్టు చేసిన పోలీసు అధికారులను సీపీ అభినందించారు. కల్లూరు ఏసీపీ బల్లా రాజేష్ పర్యవేక్షణలో సత్తుపల్లి, సత్తుపల్లి రూరల్ సీఐలు రాజేంద్ర ప్రసాద్, మడత రమేష్, ఎస్‌వోటి సీఐలు శ్రీనివాసరెడ్డి, ఆంజనేయులు, ఎస్‌ఐలు కరుణాకర్, వసంతకుమార్, వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది చేసిన కృషిని అభినందించారు. జిల్లాలో ఎస్‌వోటీ కూడా బాగా పని చేస్తోందన్నారు.


అక్రమార్కులపై ఉక్కుపాదం

పీడీ యాక్టు అమలుపై ముందే ప్రచురితమైన కథనం

అక్రమార్కులపై పీడీ యాక్టు

ముందే చెప్పిన 'ఆంధ్రజ్యోతి'

పంట రుణాలు తీసుకునేందుకు పలు బ్యాంకుల్లో అక్రమాలకు పాల్పడిన వారిపై అధికారులు పీడీ యాక్టు పెట్టేందుకు రంగం సిద్ద చేసినట్లు 'ఆంధ్రజ్యోతి' ముందుగానే కథనం ప్రచురించింది. ఈ మేరకు ఖమ్మం పోలీస్ కమీషనర్ తఫ్సీర్ ఇక్బాల్ మంగళవారం సత్తుపల్లిలో విలేకరుల సమావేశంలో ప్రకటించారు. బ్యాంకు రుణ అక్రమార్కులకు సంబంధించి కొందరిని గుర్తించామని వారిపై పీడీయాక్టు పెట్టనున్నామని చెప్పారు. దీనికి సంబంధించి కసరత్తు జరుగుతోందన్నారు. రుణ అక్రమార్కులపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందని, దీనిని సంబంధించిన కేసులో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించినట్లు, ఆదిశగా అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారని ఓ కథనం ప్రచురించింది. ఈనెల మూడో తేదీన 'ఉక్కుపాదం' శీర్షికన ఆంధ్రజ్యోతి సమగ్ర కథనం ప్రచురించిన విషయం విదితమే.

ప్రాణం తీసిన క్రమబద్ధీకరణ

- జాబితాలో పేరు లేకపోవటంతో ఓ కార్మికుడి మనస్తాపం
- కర్మాగారంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్య
- కేటీపీఎస్ వద్ద ఉద్రిక్తత



నాగేశ్వరరావు మృతదేహం

కేటీపీఎస్(పాల్వంచ): కొత్తగూడెం థర్మల్ పవర్‌స్టేషన్ 5వదశ క్యామ్ డివిజన్‌లో సీనియర్ ఫిట్టర్‌గా పనిచేస్తున్న కేశబోయిన నాగేశ్వరరావు (40) ఆత్మహత్య చేసుకున్నారు. పాల్వంచ బొల్లోరిగూడేనికి చెందిన ఆయన పనిచేసే కేటీపీఎస్ డీఈ కార్యాలయంలోనే పురుగుమందు తాగటం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మంగళవారం విధులకు వెళ్లిన నాగేశ్వరరావును స్థానిక అధికారులు వచ్చేనెల నుంచి గేటు పాసులు రావని వేరేచోట పని చూసుకోవాల్సిందేనని చెప్పారని, దీనికి మనస్థాపం చెంది కర్మాగారం నుంచి బయటకు వెళ్లి పురుగుల మందు డబ్బాతో ప్లాంట్ లోపలకు వచ్చి తాగినట్లు తోటికార్మికులు చెబుతున్నారు. ఇది గమనించిన ఏఈ తోటి కార్మికుల సహాయంతో పాల్వంచ వైద్యశాలకు తీసుకువచ్చారు. పరిస్థితి విషమంగా ఉండటంతో కొత్తగూడెం తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. మృతుడికి భార్య యాకమ్మ,ముగ్గురు పిల్లలు ఉన్నారు. వివిధ పార్టీల నేతలు ప్రభుత్వానికి, కేటీపీఎస్ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విలీన జాబితాలో పేర్లురాని వందలాది మంది కార్మికులు కేటీపీఎస్ వద్ద పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు

కేటీపీఎస్‌లో అగ్గిరాజేసిన విలీనం

రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న సుమారు 20వేలమంది కాంట్రాక్టు కార్మికులను సంస్థల్లో విలీనం చేసుకుంటూ పదిరోజుల క్రితం ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్‌స్టేషన్‌లో సుమారు 2,500మంది కాంట్రాక్టు కార్మికులు రెగ్యులర్ కావాల్సి ఉండగా 1500మందికి మాత్రమే జాబితాలో స్థానం దక్కింది. దీంతో కేటీపీఎస్ ఎదుట వందలాది మంది ఆందోళనలకు పూనుకున్నారు. అప్పట్లోనే ముగ్గురు కార్మికులు కిరోసిన్,పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఐదుగురు కార్మికులు సైలో ఎక్కి హల్‌చల్ చేశారు. పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దారు. సీఎండీ సైతం కాంట్రాక్టు కార్మికుల పట్ల సానుకూల వైఖరితో ఉన్నారని నేతలు చెప్పడంతో వ్యవహారం సద్దుమణిగింది. గుంబనంగా ఉన్న వ్యవహారం మంగళవారం మారిపోయింది.



సంఘీభావం తెలిపిన అఖిలపక్షం నేతలు

అట్టుడికిన కేటీపీఎస్

- కార్మికుల ఆందోళన
- మృతుని కుటుంబానికి కార్మిక సంఘాల సంఘీభావం
- భారీగా పోలీసుల మొహరింపు
- పాల్వంచ బంద్‌కు పిలుపునిచ్చిన విపక్ష నేతలు

కేటీపీఎస్(పాల్వంచ): తోటి కార్మికుడు కళ్ల ముందే అసువులు బాయడంతో కార్మికులు చేసిన ఆందోళనలతో కేటీపీఎస్ ప్రాంగణం అట్టుడికింది. మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు కేటీపీఎస్ వద్ద తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. పాల్వంచ సిఐ షుకూర్ అత్యంత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టడంతో ఎటువంటి అలజడి తలెత్తకుండానే ఆందోళన ముగించారు. పాల్వంచ బొల్లోరిగూడేనికి చెందిన కేశబోయిన నాగేశ్వరరావు (40) విలీన జాబితాలో తన పేరు రాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. కేటీపీఎస్ కార్మిక నేతలతో చీఫ్‌ఇంజనీర్ జరిపిన చర్చల్లోనూ పాల్గొన్న నాగేశ్వరరావు తనకు రెగ్యులర్ కాదనే భావనతో డీఈ కార్యాలయంలోనే పురుగుమందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. కొత్తగూడెం తరలిస్తుండగా మార్గమధలోనే మృతిచెందాడు. దీంతో కేటీపీఎస్ కాంప్లెక్స్‌లో ఆందోళన నెలకొంది. కేటీపీఎస్ అధికారుల సూచన మేరకు పోలీసులు రంగప్రవేశం చేశారు. మృతదేహం కొత్తగూడెం నుంచి పాల్వంచ వచ్చే వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. టేకుల పల్లి సీఐ రమేష్, పాల్వంచపట్టణ, రూరల్, ట్రాఫిక్, బూర్గంపహాడ్ ఎస్‌ఐలు కరుణాకర్, సత్యానారాయణ, రాజు, కిరణ్‌లతోపాటు స్పెషల్ పార్టీ పోలీసులతో కేటీపీఎస్ వద్ద కాపలా కాశారు. కాగా బుధవారం పాల్వంచ పట్టణ, కేటీపీఎస్ కర్మాగార బంద్‌కు విపక్ష నేతలు పిలుపునిచ్చారు. ఇందుకోసం పట్టణవాసులు, కార్మికులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



కేటీపీఎస్ ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న కుటుంబ సభ్యులు, కార్మికులు

రూ. కోటి ఇవ్వాలి: పోతినేని

ఆత్మహత్య చేసుకున్న నాగేశ్వరరావు కుటుంబానికి కోటిరూపాయల నష్టపరిహారం ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర సహాయ కార్యదర్శి పోతినేని సుదర్శన్ డిమాండ్ చేశారు. మంగళవారం పాల్వంచ కేటీపీఎస్ వద్ద జరిగిన చర్చల్లో ఆయన పాల్గొన్నారు. సుదర్శన్‌తో పాటు జిల్లా కార్యదర్శి కాసాని ఐలయ్య, మచ్చా వెంకటేశ్వర్లు, రాజు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

● జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	00

సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855

ఈవో రమణమూర్తి: 94910 00705

ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300


- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	13
వందగదుల సదనం	62	38
శ్రీరామ సదనం	18	12
టీటీడీ సదనం	26	14
సౌమిత్రి సదనం	30	21

సంప్రదించండి..

దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

● భద్రాచలం రామయ్య



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో పంటల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

పంట	కనిష్ఠం	నమూనా	గరిష్ఠం
పత్తి	4,450	4,750	5,075
మిర్చి	2,000	3,600	5,000
మిర్చి (తాలు)	1,000	1,200	1,500
కందులు	3,500	3,800	4,050
పెసలు	3,300	3,800	4,326
మొక్కజొన్న	-	-	-
బొబ్బర్లు	-	-	-
మినుములు	-	-	-
వేరుశనగ	-	-	-





- ఖమ్మం స్పోర్ట్స్

ఉష్ణోగ్రత వివరాలు సెల్సియస్ డిగ్రీల్లో..

	కనిష్ఠం	గరిష్ఠం
ఖమ్మం	26	29
కొత్తగూడెం	25	31

మళ్లీ భక్తులకు అందుబాటులో కల్యాణ లడ్డూ

ఇకపై నిత్య సేవకులు సంప్రదాయ దుస్తుల్లోనే ● ఆంధ్రజ్యోతి కథనాలకు స్పందించిన ఈవో

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

భద్రాచలం: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో కల్యాణ లడ్డూ భక్తులకు లభించని విషయం, స్వామి వారి నిత్య సేవల్లో సేవకులు సంప్రదాయ దుస్తుల్లో లేకపోవడంపై 'ఆంధ్రజ్యోతి' లో దూకుడు, శంకు, చక్రం, ఛత్రం, కాగడాలను పట్టేవారేరి? అనే శీర్షికన కథనాలు వెలువడిన విషయం తెలిసిందే. ఈ కథనాలపై భద్రాద్రి దేవస్థానం ఈవో కె. ప్రభాకర శ్రీనివాస్ స్పందించారు. కల్యాణ లడ్డూ మళ్లీ భక్తులకు లభించేందుకు రంగం సిద్ధమవుతోంది. కల్యాణ లడ్డూ విక్రయించడం ద్వారా ఆర్థిక భారం పడుతోందనే కారణంతో వాటి విక్రయాలను ఈవో నిలిపివేశారు. అయితే 'ఆంధ్రజ్యోతి'లో కథనం వెలువడటంతో పాటు భక్తుల నుంచి కల్యాణ లడ్డూను విక్రయించాలని వస్తున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని త్వరలో కల్యాణ లడ్డూ విక్రయాలను పునః ప్రారంభిస్తామని ఈవో పేర్కొన్నారు. దేవస్థానానికి ఆర్థిక భారం లేకుండా ఎంత మేరకు ధర పెంచాలో త్వరలోనిర్ణయం తీసుకోనున్నారు. కాగా రామాలయంలో ప్రతినిత్యం సేవలకు శ్రీ సీతారామచంద్రస్వామిని శంఖం, చక్రం, ఛత్రం, కాగడాలను పట్టేందుకు పూర్తిస్థాయిలో సంప్రదాయ దుస్తులు ధరించేలా చర్యలు తీసుకుంటామని ఈవో పేర్కొన్నారు.



'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనం

మార్కెట్‌లో మిర్చి కొనుగోళ్లు ప్రారంభం

ఖమ్మం స్పోర్ట్స్: మూడు రోజుల సెలవుల అనంతరం మంగళవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. మార్కెట్‌కు రైతులు సుమారు మూడువేల మిర్చి బస్తాలను, రెండువేల పత్తి బస్తాలను అమ్మకానికి తీసుకొచ్చారు. మిర్చి ధర క్వింటాలుకు గరిష్టంగా రూ. ఐదువేలు నిర్ణయించగా కనిష్ఠంగా రూ. 3600, రెండువేలుగా నిర్ణయించారు. తాలు మిర్చి ధర క్వింటాలుకు గరిష్ఠంగా రూ.1500లు నిర్నయించగా కనిష్ఠంగా రూ.వెయ్యి నుంచి 1200లకు కొనుగోలు చేశారు. పత్తి గరిష్ఠంగా క్వింటాలుకు రూ.5075లు నిర్ణయించగా కనిష్ఠంగా రూ. 4450 నుంచి రూ. 4,750లకు కొనుగోలు చేశారు. పెసలు గరిష్ఠంగా క్వింటాలుకు రూ.3300ల నుంచి రూ.3800 లకు కొనుగోలు చేశారు. కందులు క్వింటాలు గరిష్ఠంగా రూ.4050గా నిర్ణయించగా కనిష్ఠంగా రూ. 3500 నుంచి రూ. 3800 లకు నిర్ణయించారు.



మార్కెట్‌కు వచ్చిన మిర్చి బస్తాలు

ఏసీ మిర్చి ధర రూ.8100

కోల్డ్‌స్టోరేజీలతో రైతులు నిల్వ చేసుకున్న మిర్చిధర మంగళవారం మార్కెట్ కమిటీ క్వింటాలు రూ.8100లుగా నిర్ణయించారు. ధర క్రమేణా పెరుగుతుండటంతో రైతులు తమ ఏసీ మిర్చి పంటను అమ్మకానికి మొగ్గు చూపుతున్నారు. కొనుగోళ్లను మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ, మార్కెట్ సెక్రటరీ రత్నం, సంతోష్‌కుమార్ పర్యవేక్షించారు.

పామాయిల్ సాగుతో స్థిరమైన ఆదాయం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యాన అధికారి మరియన్న

దమ్మపేట: పామాయిల్ సాగుతో స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యావనాధికారి మరియన్న అన్నారు. దమ్మపేట మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం గిరిజనులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరిత్యాల ప్రభావంలేని పంట పామాయిల్ అన్నారు. నాటిన మొదటి నాలుగు సంవత్సరాలు అంతర పంటల సాగుతో ఆదాయం పొందవచ్చన్నారు. ఐదో సంవత్సరం నుంచి పామాయిల్ పండ్ల గెలల ఆదాయం ప్రారంభం అవుతుందన్నారు. సేంద్రియ పద్దతిలో సాగు చేస్తే ఎకరానికి రూ.50వేల నుంచి 70వేల వరకు స్థిరమైన ఆదాయం పొందవచ్చన్నారు. పంట సాగుకు గిరిజనులకు ప్రభుత్వం ఉపాదిహామీ పథకంలో రాయతీలు అందిస్తుందన్నారు. ఐదెకరాల లోపు భూమి ఉన్న సన్న చిన్నకారు రైతులకు ఉచితంగా మొక్కలు, మిగతా ఖర్చులకు ఎకరానికి మూడు సంవత్సరాలకు రూ.51వేలు అందచేస్తామన్నారు. ఇతర పెద్ద రైతులకు హెక్టారులో పామాయిల్ మొక్కలు నాటుకుంటే రూ.12వేలు మొక్కలపైనా, రూ.ఐదువేలు ఎరువుల పైనా రాయతీని ఉద్యానవన శాఖ ద్వారా అందచేస్తామన్నారు. పామాయిల్ సాగు లాభసాటి అన్న విషయం దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లోని రైతుల జీవన శైలిని పరిశీలిస్తే అర్థం అవుతుందన్నారు. కార్యక్రమంలో తహాసీల్దార్ భద్రకాళి, ఎంపీడీఓ నాగేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

పదాలు కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

టింకు : అరేయ్ బిట్టూ! మా టామీ మీ ఇంటి కన్నా ఎక్కువ ఎత్తు ఎగరగలదు తెలుసా?

బిట్టు : అంత సీను లేదు రా! నేను నమ్మను.

టింకు : చూడు మా టామీ ఎగిరింది. మరి మీ ఇల్లు ఎగురుతుందా?

బిట్టు : !!!!!!!!!!!!







బుల్‌ఫైట్ తెలుసు. స్ట్రీట్ ఫైట్ తెలుసు. కానీ ఫుడ్‌ఫైట్ గురించి తెలుసా! వేల మంది ఒకచోట గుమికూడి రోడ్లపై టన్నుల కొద్దీ టొమాటోలు కుమ్మరించి వాటితో కొట్టుకోవడమే ఫుడ్‌ఫైట్. స్పెయిన్ దేశంలోని బ్యునెల్‌లో ఈ ఫుడ్‌ఫైట్ జరుగుతుంది. ప్రతి ఏడాది ఆగస్టు నెల చివరి బుధవారంలో జరిగే ఈ ఫుడ్‌ఫైట్‌ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వెళుతుంటారు.

అతి పెద్ద టొమాటో ఫైట్

బ్యునెల్....

స్పెయిన్‌లో చిన్న ఊరు. అక్కడి జనాభా తొమ్మిది వేలే. కానీ, ఆగస్టు నెల చివరి బుధవారం వచ్చిందంటే చాలు రోడ్లన్నీ జనమయం అవుతాయి. ఎక్కడ చూసినా టొమాటోలే కనిపిస్తాయి. 'వరల్డ్ బిగ్గెస్ట్ ఫుడ్‌ఫైట్'గా పిలిచే ఈ వేడుకను తిలకించడానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. 2013లో సుమారు 50 వేల మంది ఈ ఫైట్‌లో పాల్గొనడానికి వచ్చారట. అంత మంది పాల్గొనడం కష్టమని భావించిన నిర్వాహకులు లాటరీ సిస్టమ్‌ను పెట్టి 20 వేల మందిని ఎంపిక చేశారు. ఈ ఫుడ్‌ఫైట్‌కు ఉన్న క్రేజ్ అది.

ఎలా మొదలయింది?

ఈ టొమాటో ఫుడ్‌ఫైట్ సంప్రదాయంగా వస్తోంది. అయితే ఇది ఎలా మొదలయిందీ అనే విషయం కచ్చితంగా తెలియదు. రకరకాల కథనాలు చెబుతుంటారు. 1944-45లో మొదటి సారి ఫుడ్‌ఫైట్ జరిగింది. స్నేహితుల మధ్య ఆహారం కోసం జరిగిన పోరు అని చెబుతుంటారు. ప్రమాదవశాత్తు ఒక లారీ బోల్తా పడటం వల్ల మొదలయిందని అంటుంటారు. అన్నింటికన్నా ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న కథనం ఏమిటంటే ఒక రోజు టౌన్‌లో ఉత్సవాలు జరుగుతున్న సమయంలో సిటీ కౌన్సిల్‌మెన్ పాలనపై అసంతృప్తితో ఉన్న ప్రజలు టొమాటోలతో దాడి చేశారట. ఫుడ్‌ఫైట్ ఎలా మొదలయినా దాన్ని బాగా ఎంజాయ్ చేయడంతో మరుసటి సంవత్సరం కూడా నిర్వహించారు. అలా అది ప్రతి ఏడాది జరుగుతూ వచ్చింది. అయితే ఫ్రాన్సిస్కో ఫ్రాంకో పాలన సమయంలో ఫుడ్‌ఫైట్‌కు ఎలాంటి సంప్రదాయ ప్రాముఖ్యత లేకపోవడంతో ఆ రోజు సెలవును రద్దు చేశారు. అయితే 1970లో ఆయన తరువాత మళ్లీ సెలవును పునరుద్ధరించారు. పట్టణాన్ని రక్షించే దేవతలైన ల్యూయిస్ బెర్‌ట్రాన్, మారె ది డ్యూ డేల్స్ గౌరవార్థం ఈ పండుగను నిర్వహిస్తున్నారు.



సందడే సందడి

ఉదయం 11 గంటలకు టౌన్ సెంటర్‌లోకి టొమాటోలతో ట్రక్కులన్నీ చేరుకుంటాయి. తరువాత రెండు అంతస్తుల పొడవున్న ఒక పొడవాటి కర్రకు గ్రీజును పూసి సెంటర్లో పాతుతారు. దాన్ని పైకి ఎక్కిన తరువాతే ఫుడ్‌ఫైట్ మొదలవుతుంది. ఫుడ్‌ఫైట్ ప్రారంభానికి సంకేతంగా నీటి ఫిరంగులను ప్రయోగిస్తారు. దాంతో పండుగ మొదలవుతుంది. వేల మంది టొమాటోలతో కొట్టుకోవడం మొదలుపెడతారు. సరిగ్గా ఒక గంట తరువాత ఫైట్ ముగుస్తుంది. అప్పుడు ఎవ్వరూ కూడా టొమాటోలు విసరడం చేయరు. వెంటనే టౌన్‌లోని వీధులన్నీ శుభ్రం చేసే కార్యక్రమం మొదలవుతుంది. పర్యాటకులు దగ్గరలో ఉన్న బ్యునెల్ నదిలో స్నానం చేస్తారు. మొత్తంగా ఫుడ్‌ఫైట్ మరచిపోలేని మధురానుభూతిని అందిస్తుంది.

ఈ ఫుడ్‌ఫైట్‌లో పాల్గొనే వారు కొన్ని రూల్స్ పాటించాలి. అవి...

- పదునైన వస్తువులు, బాటిల్స్ తీసుకెళ్లకూడదు.
- ఇతరుల టీషర్టులు చింపకూడదు.
- టొమాటోలు విసిరే ముందు తప్పకుండా చిదమాలి.
- టొమాటోలను తీసుకొచ్చిన లారీలకు దూరంగా ఉండాలి.

దారి కనుక్కోండి



ఇది నిజం !



థాయ్‌లాండ్‌లో షాపింగ్ చేసినపుడు, బిల్లింగ్ కౌంటర్‌లో మిమ్మల్ని చూసి షాప్ యజమాని 'హాహాహా' అంటే.. అపార్థం చేసుకోవద్దు. ఎందుకుంటే థాయ్‌లో 'హా' అంటే ఐదు అని అర్థం. హాహాహా అంటే 555.

రంగులు వేయండి



టంగ్‌ట్విస్టర్స్

1. I feel a feel a funny feel a funny feel feel I,If I feel a funny feel a funny feel feel I.
2. If a fella met a fella in a field of fitchesCan a fella tell a fella where a fella itches?
3. It's a nice night for a white rice fight.



సూక్తి

ఓడిపోతామనే భయంతో ప్రయత్నించకుండా ఉండటం కంటే ప్రయత్నించి ఓడిపోవడం మేలు.

మీకు తెలుసా?

- పాలను తోడుబెట్టి పెరుగు తయారు చేయడం, వెన్న సేకరించడం వంటి ప్రక్రియలు క్రీస్తు పూర్వం 5000 సంవత్సరాల నాటికే మానవులకు తెలుసు.
- ప్రాచీన కాలంలోనే భారతీయులు పాలతో రకరకాల వంటకాలను తయారు చేసేవారు.

దక్షిణ గంగకు తీరని బెంగ

గుక్కెడు నీరు.. గుప్పెడు విషం

గోదావరిలో 95శాతం పీవోపీ గణపయ్య విగ్రహాల నిమజ్జనం

మట్టి విగ్రహాల ప్రాధాన్యంపై ప్రచారం కరవు

భద్రాచలం: భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల సంస్కృతికి, సామాజిక జీవనానికి, ఆర్థిక వ్యవస్థకు జీవనాడి అయిన గోదావరి కాలుష్య కాసారమవుతోంది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు విష తుల్యమని తెలిసినా 90శాతం మంది మట్టి విగ్రహాలను పూజించడం లేదు. వినాయక చతుర్థశి సమీపిస్తుండగా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో క్షేత్రస్థాయికి చేరడంలేదు. నిర్మాణాత్మకంగా ప్రజలకు అవగాహన కల్పించడంలో యంత్రాంగం విఫలమవుతోంది. మొక్కుబడిగా పత్రికా ప్రకటనలకే పరిమితం అవడంతో నిర్వాహాక మండళ్లు, భక్తుల దృష్టికి చేరడం లేదు. నవరాత్రుల ప్రారంభం కానున్న రెండునెలల ముందు నుంచే సున్నం విగ్రహాలను వినియోగించవద్దని సమావేశాలు నిర్వహించి చర్యలు తీసుకోవాల్సి ఉన్నా.. అది నామమాత్రమే అయ్యింది. ఆగస్టు 25న నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రకృతి సిద్ధమైన మట్టి విగ్రహాలనే పూజించాలని భక్తులు, పర్యావరణప్రేమికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.



భద్రాచలంలో గణేష్ నిమజ్జన దృశ్యాలు(ఫైల్)

గోదారమ్మకు ఎంత కష్టం

రెండు తెలుగు రాష్ట్రాలనుంచి వేలాదిగా పీవోపీ సున్నంతో చేసిన విగ్రహాలను నదిలో నిమజ్జనం చేసేందుకు భద్రాచలం పుణ్యక్షేత్రానికి తెస్తుంటారు. పుష్కర కాలంగా భద్రాద్రి వద్ద గోదావరి నదిలో గణేష్ విగ్రహాల నిమజ్జనం హుస్సేన్‌సాగర్‌ను తలపించే రీతిలో సాగుతోంది. హైదరాబాద్, రంగారెడ్డి, నల్లగొండ, వరంగల్, కరీంనగర్ తదితర జిల్లాల నుంచి గణేష్ విగ్రహాలను భద్రాచలం వద్ద గోదావరిలో నిమజ్జనం చేసేందుకు వాహనాల్లో తీసుకువస్తుంటారు. దీంతో గణేష్ నిమజ్జనాలను పూర్తి చేసేందుకు చివరి రెండు రోజులు 48 గంటలకు పైనే సమయం పడుతోంది. దీంతో ఏటా రెండువేలకు పైగా విగ్రహాలు గోదావరిలో నిమజ్జనం చేస్తుండగా అందులో 95 శాతం ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో చేసినవే కావడం శోచనీయం.

నిమజ్జనంతో మా పనైపోయింది

గణేష్ ఉత్సవాలను నిర్వహించి చివరి మూడు రోజులు గోదావరిలో విగ్రహాలను నిమజ్జనం చేయడంతో తమ పని అయిపోయిందనుకుంటున్నారు నిర్వాహాక కమిటీ సభ్యులు,అధికారులు. నీటిలో నానినా ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ కారణంగా కరిగిపోని విగ్రహాలు వారం తర్వాత ఒడ్డుకు చేరి చిందరవందరగా కనిపిస్తుంటాయి. ఏటా నిమజ్జనం అనంతరం గోదావరి తీరంలో ఈ పరిస్థితి రివాజుగా మారింది. ఇంత జరుగుతున్నా అధికార యంత్రాంగం ఈ పరిస్థితిని అడ్డుకునేందుకు చర్యలు చేపట్టకపోవడం శోచనీయం.

కాలుష్యానికి ఆస్కారం

ప్రధానంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో నీటి కాలుష్యం జరుగుతుంది. పీవోపీతో పాటు రంగుల్లో వాడిన రసాయనాల వల్ల ప్రమాదం పొంచి ఉందని పర్యావరణ వేత్తలు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. దీని వలన నదిలోని జలచరాలు తీవ్ర విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. నిమజ్జనం అనంతరం కొద్ది రోజుల తరువాత నది పరిసరాలు సైతం భక్తుల మనో భావాలను కలిచివేస్తున్నాయి. ఇవే గాక ఈ నీటిని తాగడం వలన ఆరోగ్యపరంగా కూడా సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని వైద్యులు పేర్కొంటున్నారు. గణనాథులతో కలిపి పత్రి, ప్లాస్టిక్ కవర్లు, ఇతరత్రా వ్యర్థపదార్థాలను సైతం నదిలోనే వదులుతున్నారు. దీని వలన నీరు పూర్తిగా కాలుష్య కోరల్లో చిక్కుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

సింగరేణి కార్మికుడి మృతి అనుమానాస్పదం

మణుగూరు : సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో ఓసి-4 గనిలో పనిచేస్తున్న భూక్య హరియా(56) మంగళవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మణుగూరు ఎస్ఐ కుమారస్వామి వివరాల ప్రకారం.. మున్సిపాలిటి పరిధిలోని శేష గిరినగర్ ప్రాంతానికి చెందిన హరియా మద్యానికి బానిసై మూడు రోజులుగా విధులకు వెళ్లటం లేదు. ఈ క్రమంలో మంగళవారం బాంబేకాలనీ ప్రాంతంలో తన ద్విచక్ర వాహనం పక్కన హరియా పడిపోయాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. అప్పటికే హరియా మృతి చెందినట్లు గుర్తించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతుడికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

యువకుడి ఆత్మహత్య

ఇల్లెందుటౌన్: ఇల్లెందు పట్టణంలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. స్టేషన్‌బస్తీకి చెందిన సయ్యద్ వజీద్(16) కుటుంబ కలహాలతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఇల్లెందు సీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లాలో పలుచోట్ల భారీ వర్షం

- పంటలకు ప్రాణం.. అన్నదాత మోములో ఆనందం
- కిన్నెరసాని నుంచి ఏడు వేల క్యూసెక్కుల విడుదల
- పెదవాగు గేటు ఎత్తివేత..

(ఆంధ్రజ్యోతి-కొత్తగూడెం)

జిల్లాలో పలుమండలాల్లో సోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఈ వర్షం పంటలకు ప్రాణం పోయగా.. అన్నదాత మోములో ఆనందాన్ని నింపింది. చెరువులు, కుంటలు పొంగి ప్రవహించాయి. కొత్తగూడెం నియోజకవర్గం సింగభూపాలెం చెరువులోకి 17అడుగులకు నీరు చేరడంతో ఆయకట్టు కింద ఉన్న 2,500 ఎకరాల్లో నాట్లు వేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. జిల్లాలో సరాసరి 40.1మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అశ్వారావుపేట మండలంలోని పెదవాగు ప్రాజెక్టు గేటును ఎత్తి 2820 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. అనంతారం వాగు పొంగిపొర్లడంతో రాకపోకలకు ఆటంకం కలిగింది. అశ్వారావుపేట మండలంలో భారీ వర్షానికి పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మండలంలోని సుమారు 70గ్రామాలు సోమవారం రాత్రంతా అంధకారంలోనే ఉన్నాయి. టేకులపల్లి మండలం బోడు ఏజెన్సీ ప్రాంతంలోని రామచంద్రునిపేట పారికల వాగు చెరువు జలకళతో కళకళలాడుతోంది. చెరువు అలుగు పడింది. జిల్లాలోనే అత్యధికంగా అశ్వాపురం మండలంలో 104. 3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో చెరువులు, కుంటల్లో భారీగా నీరు చేరింది. తీవ్రవర్షభావ పరిస్థి తుల నేపథ్యంలో నిరాశలో ఉన్న రైతులు వర్షం రాకతో పొలం పనుల్లో నిమగ్నమయ్యారు. గొందిగూడెం, ఇసుకవాగు, తుమ్మల చెరువు లోతువాగు పొంగి ప్రవహించాయి. పాల్వంచ మండలంలో 63.2 మి.మీ, కొత్తగూడెంలో 60.4మి.మీ, చంద్రుగొండలో 61.4మి.మీ, అశ్వాపురంలో 103.4మి.మీ, దుమ్ముగూడెం 40.4మి.మీ, ములకలపల్లి 55.4మి.మీ నమోదైంది.

405.8అడుగులకు చేరిన కిన్నెరసాని

పాల్వంచ రూరల్: కిన్నెరసాని జలాశయం మంగళవారం 405.8అడుగులకు చేరింది. అసలు సామర్థ్యం 408అడుగులు కాగా ఇన్‌ఫ్లో పెరుగుతుండటంతో మంగళవారం తెల్లవారు జామున గేటు ఎత్తి 7వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఆదివారం రాత్రి కిన్నెరసాని పరివాహక ప్రాంతంలో 6సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా వరదనీరు చేరడంతో నీటిమట్టం అనుహ్యంగా పెరిగింది. అధికారులు అప్రమత్తమై రాత్రి సమయాల్లోనే నీటిని విడుదల చేశారు. దీంతో రైతులు పంటపోలాలకు ఏర్పాటు చేసిన విద్యుత్ మోటార్లు నీటిలో మునిగిపోయాయి.



పెదవాగు ప్రాజెక్టు నుంచి బయటకు వెలుతున్న వరదనీరు

తారస్థాయికి పుర'పంచాయితీ'!

- మునిసిపల్ చైర్మన్ వర్సెస్ కమిషనర్
- కౌన్సిల్ నుంచి మున్సిపల్ కమిషనర్ సరండర్ వరకు వివాదం
- కమిషనర్ నిర్లక్ష్యమా... కౌన్సిలర్ల పంతమా..!?
- కుంటుపడిన కొత్తగూడెం 'పుర'పాలన



మునిసిపల్ కార్యాలయం ఎదుట ప్లకార్డులు ప్రదర్శిస్తున్న కౌన్సిలర్లు (ఫైల్)

కొత్తగూడెంటౌన్ : రూ.కోట్ల నిధులున్నా.. కమిషనర్, కౌన్సిలర్లు, మునిసిపల్ చైర్‌పర్సన్ల మధ్య కొట్లాట... పట్టణ అభివృద్ధికి అడ్డంకిగా మారింది. దీంతో కోట్లాది రూపాయలు మూలుగుతున్నాయని తెలుస్తోంది. ప్రతీ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు అనేక సమస్యలపై చర్చకు పట్టుబడుతున్నా... 'ఆ సమస్యలు మనవేమీ కావ'ంటూ మునిసిపల్ కమిషనర్ ఇప్పటి వరకు దులుపుకొంటూ పోయారు. దీంతో పాటు మునిసిపల్ శాఖలోనే ఇష్టా రాజ్యంగా ఎవరి పనులు వారు చేసుకుంటూ.. ప్రజల సమస్యల ఊసెత్తడం లేదన్న ఆరోపణలున్నాయి. అయితే మున్సిపల్ కమిషనర్ షఫీఉల్లా ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తున్నారని వెల్లువెత్తుతున్న విమర్శలు.. చర్చనీయాంశమవుతున్నాయి.

నిర్లక్ష్యమా.... కౌన్సిలర్ల పంతమా....!?

ఏకపక్షంగా వ్యవహరించిన కమిషనర్ సఫీ ఉల్లా కౌన్సిల్ సమావేశం దగ్గర్నుంచి.. సరండర్ అయ్యేంత వరకు వచ్చింది పుర 'పంచాయితీ'. అయితే కొత్తగూడెం పట్టణంలో స్వచ్ఛభారత్ పథకం ద్వారా చేపట్టాల్సిన మరుగుదొడ్ల విషయంలో మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ లక్ష్యాన్ని పూర్తిచేయకపోగా తప్పుడు లెక్కలతో అధికారులను మభ్యపెట్టినట్లు తెలియడంతో డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శ్రీదేవి ఆయనను సరండర్ చేస్తూ సోమవారం ఆదేశాలిచ్చారు. అయితే మరుగుదొడ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం చేయడం, 4న డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ టెలీకాన్ఫరెన్స్‌కు గైర్హాజరవడం ఆయన సరెండర్‌కు కారాణాలయ్యాయి. సకాలంలో లక్ష్యాన్ని పూర్తిచేయాలని ఉన్నతాధికారుల నుంచి ఖచ్చితమైన ఆదేశాలున్నా పట్టించుకోవలేదని, గతంలో ఉమ్మడి జిల్లాలో కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో కలెక్టర్ లోకేష్ కుమార్ నిర్వహించిన సమీక్ష సమావేశంలో కమిషనర్ సఫీ ఉల్లాను ఇదే విషయంపై తీవ్రంగా మందలించారని తెలుస్తోంది. అంతేగాకుండా ఆ సమావేశంలో అనేక మంది లబ్ధిదారులు ఈ విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అయితే స్వచ్ఛభారత్ పథకంలో నిర్మించాల్సిన మరుగుదొడ్ల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అధికారులను మభ్యపెట్టేందుకు అంకెల గారడీతో దాటవేసే ప్రయత్నాలు చేసినట్టు అర్థమవుతోంది.

సరెండర్‌నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నాలు..

విధి నిర్వహణలో అలసత్వం వహించారన్న కారణంతో సరెండర్ వేటుకు గురైన కమి షనర్ షఫీ ఉల్లా.. ఆవేటు నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. ఈ క్రమంలో అధికార పార్టీకి చెందిన కొందరు కౌన్సిలర్లు కూడా కమిషనర్‌పై ఎలాంటి చర్యలు ఉండవని, సరండర్ చేసినా అతిత్వరలోనే ఇదే మునిసి పాలిటీకి తిరిగి వస్తారని చెబుతుండటం విస్మయానికి గురిచేస్తుంది. రాజకీయ అండ లేనిదే కమిషనర్ ఇలా వ్యవహరించలేరని పలువురు అభిప్రాయపడుతున్నారు.

వారి మధ్య మొదటి నుంచి తగాదాలే..

పట్టణాభివృద్ధి విషయంలో కమిషనర్ బాధ్యతగా వ్యవహరించడం లేదని, తాము ఎన్నిసార్లు సమస్యలు విన్నవించినా పెడచెవిన పెడుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని కమిషనర్ సఫీ ఉల్లాపై ఆది నుంచి కౌన్సిలర్లు విమర్శలు చేస్తూనే ఉన్నారు. తాము కౌన్సిలర్లుగా ఎన్నికైనా.. ఆయనే అన్ని పనుల్లో జోక్యం చేసుకుంటూ పెత్తనం చేయడం ఎంత వరకు సమంజసమని ప్రతిపక్ష కౌన్సిలర్లు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పలువురు మహిళా కౌన్సిలర్లు ప్లకార్డులతో నిరసనలు కూడా తెలిపారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పులి గీతకు కమిషనర్ సఫీ ఉల్లాకు మధ్య కూడా కోల్డ్‌వార్ నడుస్తోందని సమాచారం. చైర్‌పర్సన్ అయిన తనకు ఎలాంటి సమాచారం లేకుండా, కొన్ని విషయాలు తన దృష్టికి తీసుకురాకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని చైర్‌పర్సన్ కూడా కమిషనర్‌పై ఆరోపణలు చేయడం చర్చనీయాంశమైంది. మున్సిపాలిటీలోని 33వార్డుల్లో అధికార పార్టీ కౌన్సిలర్లే అధికంగా ఉన్నారు. గడిచిన మూడేళ్లలో కౌన్సిలర్లకు, కమిషనర్‌కు మధ్య స్నేహపూర్వక వాతావరణం కనబడింది. ఉన్నట్లుండి విబేధాలు తెరపైకి రావడం వెనుక కమిషనర్ ఏకపక్ష ధోరణి కారణమా అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.ఈ క్రమంలో ఇటీవల మునిసిపల్ చైర్‌పర్సన్ నెలపాటు కార్యాలయానికి రాలేదని.. అందుకు ఈ పరిణామాలే కారణమని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పదో వేజ్‌బోర్డుపై కార్మికుల్లో ఉత్కంఠ

● 45 శాతం వేతనాలు పెంచాలని సంఘాల డిమాండ్ ● 17,18 తేదీల్లో కోల్‌కతాలో జేబీసీసీఐ సమావేశాలు

(ఆంధ్రజ్యోతి-మంచిర్యాల)

బొగ్గు సంస్థల్లో వేతనాల పెంపుపై ఉత్కంఠ కొన సాగుతోంది. పదో వేజ్ బోర్డులో 45 శాతం వేతనాలు పెంచాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. 9వ వేతన ఒప్పందంలో 25 శాతం వేతనాలు పెంచారు. 17 సంవత్సరాలుగా సింగరేణి లాభాల్లో ఉంది. అటు కోల్ ఇండియాలోనూ దశాబ్దానికి పైగా లాభా లే వస్తున్నాయి. గ్రాస్ లాభాలు కాకుండా ట్యాక్స్‌లు, డివిడెంట్‌లు, రాయల్టీలు మినహాయించిన అనంతరం ఉండే మొత్తం లాభాలతో వేతనాలు పెంచాలని కేంద్రం భావిస్తోంది. గతంలో ఎన్నడు లేని విధంగా ప్యాకేజీలను ముందుకు తీసుకొని వచ్చింది. రూ. 3 వేల కోట్ల ప్యాకేజీ అంటే ఇందులో 7 శాతం వేతనాల పెంపు మాత్రమే ఉంటుంది. యూనియన్‌ల డిమాండ్ మేరకు 15 శాతం లేదా 19 శాతం పెంచడా నికి బోర్డు సమావేశం కానుంది. ఈ నెల 17, 18 తేదీల్లో కోల్‌కతాలో జరగనున్న జేబీసీసీఐ- 10 సమా వేశం (వేతన కమిటి) అత్యంత కీలకంగా మారనుంది.



● 2011 నుంచి 2016 వరకు లాభాలు...

వాస్తవానికి 2011 నుంచి 2016 వరకు పరిశీలించిన ట్లయితే ఉత్పత్తి 482.33 మిలియన్ టన్నుల నుంచి 598.38 మిలియన్ టన్నులకు పెరిగింది. అంటే 116.05 మిలియన్ టన్నులు ఐదేండ్లలో బొగ్గు అధికంగా ఉత్పత్తి అయిందన్నమాట. ఈ క్రమంలో కార్మికుల సంఖ్యను పరిశీలించినట్లయితే 2011లో 4,30,615 మంది ఉంటే 2016 వచ్చేసరికి 3,56,491కి తగ్గింది. అంటే మొత్తం 2016 వచ్చేసరికి 74,124 మంది కార్మి కులు తగ్గారు. ఇక లాభాల విషయానికొస్తే 2011లో 60 వేల 240 కోట్లు రాగా 2016 నాటికి రూ.1,08,052 కోట్లు వచ్చాయి. అంటే 2016 నాటికి ట్యాక్స్ చెల్లింపు అనంతరం 2016 నాటికి రూ. 3,407 కోట్లు లాభాలలో కోల్ ఇండియా ఉంది. అదే సింగరేణికి వచ్చే సరికి 2011లో ట్యాక్స్ చెల్లింపుల అనంతరం రూ. 351.36 కోట్లు లాభాలలో ఉంది. అదే 2016 నాటికి ట్యాక్స్ చెల్లింపుల అనంతరం రూ. 714.77 కోట్ల లాభాలలో సంస్థ ఉంది. కార్మికుల సంఖ్యను పరిశీలించినప్పుడు 2011లో 51.33 మిలియన్ టన్నుల ఉత్పత్తిని 67,615 మంది కార్మికులు చేస్తే 2016 నాటికి 60.38 మిలియన్ టన్నుల ఉత్పత్తిని 58,491 మంది కార్మికులతో చేశారు. ఈ ఐదేండ్ల కాలంలో 9124 మంది కార్మికులు తగ్గారు. 2011లో కోల్ ఇండియా, సింగరేణి కలిపి ట్యాక్స్‌ల చెల్లింపుల అనంతరం రూ.11,218.36 కోట్లు ఉంటే 2016 నాటికి ట్యాక్స్ చెల్లింపుల అనంతరం లాభాలు రూ.15,340.13 కోట్ల లాభాలలో బొగ్గు సంస్థలున్నాయి. అంటే రూ. 4,121.77 కోట్ల అత్యధిక లాభాలు ఐదేళ్లలో వచ్చినట్లు తెలుస్తోంది.



వెబ్‌కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న జీఎం రమణమూర్తి

ఈపీ కొత్త ఆపరేటర్లకు పోస్టింగులు

● సింగరేణి వ్యాప్తంగా వెబ్ కౌన్సెలింగ్
● శిక్షణ పూర్తిచేసుకున్న 181 మంది
● 155 మంది బదిలీ

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: సింగరేణి హెడ్డాఫీస్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం వెబ్ కౌన్సెలింగ్ ద్వారా కంపెనీ వ్యాప్తంగా రామగుండం, శ్రీరాంపూర్, బెల్లంపల్లి, మణుగూరు, కొత్తగూడెం ఏరియాల్లో పని చేస్తున్న 155 మంది ఈపీ ఆపరేటర్లకు వారు కోరుకున్న ఏరియాలకు బదిలీలు చేశారు. శిక్షణ పూర్తిచేసుకున్న 181 మంది ఈపీ ఆపరేటర్లకు కోరుకున్న ఏరియాలకు వెబ్ కౌన్సెలింగ్ ద్వారా పోస్టింగ్ ఆర్డర్స్ అందజేశారు. ఈ కౌన్సెలింగ్ సమీక్షలో సంస్థ డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్) బి. భాస్కర్‌రావు, డైరెక్టర్ (ఆపరేషన్) ఎస్. చంద్రశేఖర్ పర్యవేక్షించగా, జనరల్ మేనేజర్లు ఋష్యేంద్రుడు, బన్నయ్య బాబు, ఏజీఎం గీతామోహన్, డీజీఎం ఖాదరేం ద్రబాబు, డీజీఎం రాంకుమార్, ఎస్ఈ కేశవరావు, డీజీఎం బాలరాజు పాల్గొన్నారు.

జీఎం శుభాకాంక్షలు..

రుద్రంపూర్: వెబ్ కౌన్సెలింగ్ ద్వారా బదిలీ పొందిన వారికి కొత్త గూడెం ఏరియా జనరల్ మేనేజరు కేవీ. రమణమూర్తి శుభాకాంక్షలు తెలిపారు. కౌన్సెలింగ్‌కు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడారు. ఈపీ ఆపరేటర్లు, ట్రైనీలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకుని పూర్తిస్థాయిలో విధులకు హాజరై ఉత్పత్తికి తోడ్పడాలని కోరారు. కొత్తగూడెం ఏరియాలో మొత్తం 74మందికి గాను 69మంది హాజరై తమకు కావాల్సిన చోటు ఎంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం షాలేం రాజు, ఇంచార్జీ డీజీఎం కిరణ్‌బాబు, డీవైజీఎం సివిల్ సూర్యనారాయణ, డీవైపీఎంలు బుచ్చయ్య, సలీం, సీహెచ్. అశోక్, సీనియారిటి సెక్యూరిటి ఆఫీసర్ శ్రీనివాస్, సాగర్, జూనియర్ అసిస్టెంట్ సాయికృష్ణ, ఐటీ టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

మణుగూరు : మణుగూరు ఏరియాలో వెబ్ కౌన్సెలింగ్ ద్వారా ఈపీ ఆపరేటర్ల బదిలీలు నిర్వహించారు. జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ కౌన్సిలింగ్‌కు 105 మంది ఆపరేటర్లు హాజరయ్యారు. 74 మంది తమకు నచ్చిన ఏరియాలను ఎంపిక చేసుకున్నారు. కార్యక్రమంలో సంక్షేమ అధికారి సింగు శ్రీనివాస్, ఐటి భాస్కర్‌రావు, సెక్యూరిటీ ఆఫీసర్ గంటా నాగేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్ మల్లిఖార్జున్ రావు పాల్గొన్నారు.



జీఎంను కలిసిన కమిటీ సభ్యులు

శ్రీనివాస కల్యాణానికి సహకరించండి..: కమిటీ

మణుగూరు రూరల్: టీటీడీ ఆధ్వర్యంలో 13న మణు గూరులో నిర్వహించే శ్రీనావాస కళ్యాణ మహోత్సవానికి సింగరేణి పూర్తి సహాయ సహకారాన్నందిస్తుందని ఏరియా జీఎం నర్సిం హారావు తెలిపారు. కళ్యాణ ఆహ్వాన కమిటీ సభ్యులు జీఎంను కలిసిన సందర్భంగా ఆయన ఈ మేరకు హామీనిచ్చారని సభ్యులుతెలిపారు. కళ్యాణానికి విద్యుత్, బస్సులు, ప్రముఖులకు గెస్ట్ హౌస్‌లో విడిదిని కల్పిస్తామని తెలిపారన్నారు. కార్యక్ర మంలో కమిటి సభ్యులు నెట్టెం రాదాకృష్ణ, కెవి రావు, గాజుల కోటేశ్వరరావు, సింగరేణి నాయకులు ప్రభాకర్ ఉన్నారు.

పంచాయతీలకు రూ.17కోట్ల విడుదల

● నిధులు మళ్లించకుండా తీర్మానాలు చేయాలి ● జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత

అశ్వారావుపేట టౌన్: జిల్లాలోని గ్రామ పంచాయతీలకు రూ.17 కోట్లు విడుదల య్యాయని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత తెలిపారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో సర్పంచ్, కార్యదర్శుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలోని పంచాయతీలు నూరుశాతం పన్నులు వ సూలు లక్ష్యంగా అందరూ పనిచేయా లన్నారు. మంచినీటి పథకాలకు ఒక్క పైసా ఖర్చుచేయడం లేదని, స్కీముల మెయింట్ నెన్స్ పంచాయతీలకు గుదిబండగా మారిం దని సర్పంచ్‌లు డీపీఓ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన డీపీఓ ప్రతి గ్రామపంచాయ తీలో దీనిపై తీర్మానం చేసి పంపితే ఆర్‌డ బ్ల్యుఎస్‌కు నిధులు మళ్లించకుండా ఉండేలా కలెక్టర్‌తో మాట్లాడతానని హామీ ఇచ్చారు. గ్రామాలలో దోమలనివారణలో భాగంగా ప్రతీ గ్రామపంచాయతీ ఒకదానిని కొను గోలు చేసుకోవాలని సూచించారు. ఇంటిప న్నుల వసూళ్ల విషయంలో సర్పంచ్‌లు కార్య దర్శులకు సహకరించాలని సూచించారు. వందశాతం పన్నులు వసూలు చేసిన పంచాయతీలకు అదనంగా నిధులు ఇస్తామని చెప్పారు. గత ఏడాది వసూలు చేసిన ఇంటిప న్నుల రశీదుల ఆధారంగా అన్నింటిని ఈనెలాఖరులోగా ఆన్‌లైన్ చేయాలన్నారు. సమావేశంలో ఎంపీపీ బరెగడ కృష్ణ, ఎంపీడీఓ శ్రీదివి శ్రీలలిత, ఈఓఆర్‌డీ దేవరాజ్, ట్రాన్స్‌కో ఏఈఈ రామారావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీపీవో ఆశాలత

జేకే-5 ఓసీలో ఖాళీలను భర్తీ చేయాలి

ఇల్లెందుటౌన్: ఇల్లెందు జేకే-5 ఓసీలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని హెచ్ఎంఎస్ ఇల్లెందు డివి జన్ ఉపాధ్యక్షుడు గోచికొండ సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈపీహెచ్ గ్రీజర్ పోస్టులు, లాంప్‌రూమ్ పిట్టర్ పోస్టును భర్తీ చేయకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. మెకాని కల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసిన వారిని అక్కడ పనిచేసిన అనుభవం వున్నవారిని సెలెక్ట్ చేయాలన్నారు.నాయకులు జీవీ. సత్యనారాయణ, అక్బర్, రాములు పాల్గొన్నారు.

మండల పరిషత్‌లో జెడ్పీ సీఈవో రికార్డుల తనిఖీ

మణుగూరు: మణుగూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పలు రికార్డులను జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎం నగేష్, ఉప కార్యనిర్వా హణ అధికారి భారతి మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం హరితహారంలో భాగంగా కార్యాలయ ఆవర ణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ చిడెం అంజమ్మ, ఎంపీడీవో పురుషోత్తం, సీసీ వేణుమాధవ్, వైవి.రమణ, అన్నపూర్ణ, వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మీజిల్స్‌రుబెల్లా తప్పనిసరి

● 17 నుంచి ప్రారంభం
● వైద్యసిబ్బంది గ్రామాల్లో పర్యటించాలి
● ప్రజలకు అవగాహన కల్పించాలి
● జిల్లా అధికారి రమేష్

జూలూరుపాడు: గ్రామాల్లో తొమ్మిది నెలల వయసున్న చిన్నారుల నుంచి 15ఏళ్ల లోపు వయస్సు న్న అందరికీ మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్‌ను తప్పకుండా అందించాలని జిల్లా వైద్యశాఖ సర్వ్‌లైన్స్ అధికారి రమేష్ సూచించారు. వ్యాక్సిన్ కార్యక్రమంలో 17నుంచి ప్రారంభమవుతుందన్నారు. జూలూరుపాడు ప్రాథమి క ఆరోగ్య కేంద్రంలో ఎర్రగుంట, చంద్రుగొండ, పెనగడప, సుజాతనగర్, జూలూరుపాడు పీహెచ్‌సీల పరిధిలోని హెల్త్ సూపర్ వైజర్‌లకు, ఏఎన్ఎంలకు మిజిల్స్‌రుబెల్లా వ్యాక్సిన్‌పై మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి పదిహేను సంవత్సరాల వయస్సు కలిగిన బాలబాలికలందరినీ గుర్తించాలని, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల ను సందర్శించి వ్యాక్సిన్ పంపిణీకి సంబంధించి ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. అన్ని వసతులు ఉన్న పాఠశాలల్లో, అంగన్‌వాడీ సెంటర్లలో వ్యాక్సిన్ పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. 17నుంచి సెప్టెంబరు 25 నాటికి గుర్తించిన చిన్నారులు, బాలబాలికలందరికీ ఈ వ్యాక్సిన్‌ను అందించాలని కోరారు. వ్యాక్సిన్ ఇచ్చిన గంట వరకు చిన్నారులను కేంద్రాల వద్దే ఉంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు గీతా, శ్రీధర్, హెల్త్ సూపర్ వైజర్‌లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.





అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సర్వ్‌లైన్స్ అధికారి రమేష్, హాజరైన ఏఎన్ఎంలు

సర్వీసు రూల్స్ సాధించేందుకు పోరాటం: పీఆర్‌టీయూ

చంద్రుగొండ: ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్ సాధించే వరకు పోరాటం ఆగదని పీఆర్‌టీయూ జి ల్లా అధ్యక్షుడు డి. వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళ వారం చంద్రుగొండలో జరిగిన ఆ సంఘం సమావేశం లో ఆయన మాట్లాడారు. ఉత్తర్వులు అమలు చేసే సమయంలో పలు ఉద్యోగులు కోర్టునాశ్రయించడం సరైంది కాదన్నారు. సమావేశంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి రవి, మండల అధ్యక్షుడు శేఖర్ పాల్గొన్నారు.

భారీ వర్షం

పెదవాగు గేటు ఎత్తి నీటి విడుదల
నిండిన చెరువులు
నిలిచిన రాకపోకలు


గుమ్మడివల్లి వద్ద కాజ్‌వేపై నుంచి ప్రవహిస్తున్న వరదనీరు

అశ్వారావుపేట, అశ్వారావుపేట రూరల్: మండల వ్యాప్తంగా సోమవారం రాత్రి భారీవర్షం కురిసింది. దాదాపు ఎనిమిది గంటల పాటు ఉరుములతో కూడిన వర్షం పడడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా, పలు చోట్ల పంట కొట్టుకుపోయింది. అశ్వారావుపేటలో 26మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. రామన్నగూడెం, గాండ్లగూడెం, కన్నాయిగూడెం, కావడిగుండ్ల ప్రాంతాల్లో పత్తి పంటల్లో వరదనీరు పారటంతో స్వల్పంగా పంట దెబ్బతింది. అనంతారం, వాగొడ్డుగూడెం, బచ్చువారిగూడెంలోని వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు రాకపోకలు నిలిచిపోయాయి.

పెదవాగు గేటు ఎత్తివేత

పెదవాగు ప్రాజెక్టుకు భారీగా వరదనీరు చేరటంతో మరోసారి గేట్లను ఎత్తి గోదావరి లోకి నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు నీటి మట్టం 21అడుగులు కాగా, పూర్తిగా నిండటంతో రాత్రి 11.15గంటలకు ఒకగేటును మీటరు మేర ఎత్తి సెకనుకు 2,820 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేశారు. నీటి విడుదల మంగళవారం ఉదయం వరకు కొనసాగింది. దీంతో గుమ్మడివల్లి, రంగాపురం గ్రామాల మధ్యన ఉన్న లోలెవల్ కాజ్‌వేపై దాదాపు ఆరు అడుగుల ఎత్తులో వరదనీరు ప్రవహించడంతో ఆయా మార్గాల్లో రాకపోకలు ఉదయం తొమ్మిది గంటల వరకు పూర్తిగా నిలిచిపోయాయి.

అంధకారంలో 70 గ్రామాలు

వర్షం ఆరంభమైన వెంటనే వినాయకపురం, గంగారం సబ్‌స్టేషన్‌ల పరిధిలోని 70 గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలచిపోయింది. మంగళవారం మధ్యాహ్నం వరకు గ్రామాల్లో విద్యుత్ పునరుద్ధరించకపోవడంతో రక్షిత మంచినీటి పథకాలు పనిచేయలేదు. దీంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారు. విద్యుత్ సరఫరాలో జాప్యంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నాళ్లీ అవస్థలు?



- నిరుపయోగంగా చంద్రుగొండ బస్టాండ్
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

నిరుపయోగంగా బస్టాండ్, ← బస్టాండ్ లోపల ఇదీ పరిస్థితి

చంద్రుగొండ: మండల కేంద్రం చంద్రుగొండలో ప్రయాణికుల సౌకర్యార్థం కోసం రూ. లక్షలు వెచ్చించి కొన్నేళ్ల కింద ఆర్టీసీ బస్టాండ్‌ను నిర్మించారు. కానీ బస్టాండ్‌ను వినియోగించకపోవడంతో నిరుపయోగంగా దర్శనమిస్తుంది. దీంతో ప్రయాణికులు బస్సు ఎక్కేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాల సమయంలో బస్టాండ్ ప్రాంతంలో నిలబడేందుకు నానా అవస్థలు పడుతున్నామని ఈ ప్రాంత ప్రజలు, ప్రయాణీకులు వాపోతున్నారు. బస్టాండ్ దగ్గరికి బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు ఎక్కడ నిల్చోవాలో తెలియక అయోమయానికి గురై ఇబ్బందులు పడుతున్నారు.

అసాంఘిక కలాపాలకు అడ్డాగా..

చంద్రుగొండ బస్టాండ్ ప్రయాణీకులకు పనికిరాకుండా పోవడంతో మద్యం బాబులకు నిలయంగా, పలు అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కొత్తగూడెం ఆర్టీసీ సిబ్బంది బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు పంచాయతీ సర్పంచ్ సహకారంతో రంగులు వేయించి రోడ్లు వేశారు. నెలలు గడుస్తున్నా.. ఆర్టీసీ బస్టాండ్‌ను అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో వ్యసనపరులకు ఆశ్రయంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకోని బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతిరోజూ ఇబ్బందులే..
నరేష్, చిరు వ్యాపారి



బస్సులు ఎక్కేందుకు రోజూ ఇబ్బందులు పడుతున్నాం. వర్షం వస్తే ప్రయాణాలు బంద్ చేసుకోవాల్సి వస్తుంది. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించాలి.


బస్సుల కోసం వేచి చూస్తున్న ప్రయాణికులు

గిరిజనులకు పథకాలు అందేలా కృషిచేయాలి

అంతార్జాతీయ ఆదివాసీ దినోత్సవ సదస్సులో తహసీల్దార్ రాంనరేష్

ములకలపల్లి: సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు పేదలకు అందేలా స్వచ్ఛంధ సంస్థలు కృషిచేయాలని తహసీల్దార్ కె. రాంనరేష్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక గుడ్ షెప్పర్డ్ స్వచ్ఛంధ సేవాసంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు, అనంతరం ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాంనరేష్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు ప్రభుత్వం ప్రత్యేక సదుపాయాలు, సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వాటితో అభివృద్ధి చెందాలని సూచించారు. గిరిజన సంప్రదాయాలను, కళలను కాపాడాలన్నారు. మలేషియా ప్రతినిధి తెరిస్సా మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి ద్వారా గిరిజన ప్రజలకు ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజర్లు సత్యన్, అరుణ, ఫాధర్ గోవాచౌరి, సిస్టర్ ఫిలో, ఆరోగ్య మేరీ మమత, సంస్థ న్యాయవాధి గరికె సంపత్, కోండు సుందర్‌రావు, సురేష్‌కుమార్, వీరేందర్, సుజాత, శ్రీలత, పాపారావు,పద్మ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహసీల్దార్

ఏఎన్‌ఎంలదే కీలక బాధ్యత

- డీఐవో భాస్కర్ నాయక్

ములకలపల్లి: నులి పురుగుల నివారణలో ఏఎన్‌ఎంలదే కీలక బాధ్యతని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి (డీఐఓ) డాక్టర్ భాస్కర్ నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక మంగపేట పీహెచ్‌సీని సందర్శించి నులి పురుగుల నివారణ మందులు ఏఎన్‌ఎంలకు పంపిణీ చేశారు. జాతీయ నులి పురుగుల నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10న మండల వ్యాప్తంగా 1నుంచి 19 ఏళ్ల వయస్సుగల పిల్లలకు టాబ్లెట్లను మింగించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు స్వాతిశ్రీ, ప్రియత, హెచ్ఈఓ ఎస్. వెంకటేశ్వరరావు, హెచ్‌వీ అరుణ, పీహెచ్‌ఎన్ రోజా పుష్ప కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.


టాబ్లెట్లను అందజేస్తున్న దృశ్యం

‘సమస్యలు తలెత్తకుండా టీకాలు వేయాలి’

అశ్వారావుపేట రూరల్/ టౌన్: పిల్లల ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని, సమస్యలు తలెత్తకుండా టీకాలు వేయాలని దమ్మపేట వైద్యుడు కిషోర్ వైద్య సిబ్బందికి సూచించారు. మండలంలోని వినాయకపురం,గుమ్మడివల్లి ప్రభుత్వ వైద్యశాలల్లో పనిచేస్తున్న ఏఎన్‌ఎంలు, ఇతర సిబ్బందికి మంగళవారం అశ్వారావుపేటలోని గిరిజన బాలుర వసతిగృహంలో మిజిల్స్ రుబెల్లా టీకాపై శిక్షణ తరగతులను నిర్వహించారు. రెండు పీహెచ్‌సీల వైద్యులు స్వాతి, హరీశ్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. వైద్యుడు కిషోర్ మాట్లాడుతూ ఈనెల 17నుంచి ప్రారంభమయ్యే వ్యాక్సినేషన్ కార్యక్రమం ద్విగ్విజయం చేయాలని, టీకాలు వేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వరావు, హెచ్ఈవో రాజు, హెచ్‌ఎస్ శ్రీనివాస్,రమణారావు, హెచ్‌వీ దుర్గ, రాణి, వెంకటలక్ష్మీ, హెల్త్‌అసిస్టెంట్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న కిషోర్

ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో వైద్యశిబిరం

అశ్వారావుపేట రూరల్: మండలంలోని పండువారిగూడెం ప్రాథమికొన్నత పాఠశాలలో మంగళవారం రాష్ట్రీయ బాలల స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు డాక్టర్ అలేఖ్య, శ్రీనివాసరరెడ్డి చిన్నారులకు అన్ని ప్రాథమిక పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

టీఎస్జీవో ‘పేట’ యూనిట్ కార్యవర్గం ఎన్నిక

అశ్వారావుపేట: టీఎస్జీవో అశ్వారావుపేట యూనిట్ అధ్యక్షుడిగా కొత్తగూడెనికి చెందిన సమ్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. యూనిట్ ప్రధాన కార్యదర్శిగా అశ్వారావుపేట ఎస్టీహాస్టల్ వార్డెన్ రామనర్సయ్య, ఉపాధ్యక్షుడిగా అబీబ్ అల్లాబేగ్, కోశాధికారిగా సరస్వతి, జాయింట్ సెక్రటరీగా కళావతి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి బేబి, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎం చిలకమ్మ, అన్నపూర్ణ, అరుణకుమారి, రాంప్రసాద్‌లు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. పరిశీలకులుగా రాష్ట్ర టీఎస్జీవో అధ్యక్షుడు వెంకటేశ్వరరావు వ్యవహరించారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు రామయ్య, ప్రకాశరరావు, టీ కృష్ణ పాల్గొన్నారు.


ఎన్నికైన సభ్యులు

తుమ్మల కోలుకోవాలని పూజలు

అశ్వారావుపేట రూరల్: అనారోగ్యంతో బాధపడుతున్న రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు త్వరగా కోలుకోవాలంటూ మండలంలోని వినాయకపురంలో టీఆర్‌ఎస్ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ పొట్టా రాజులు, టీఆర్‌ఎస్ నాయకులు బిర్రం వెంకటేశ్వరావు, ఉప్పల మహేశ్వరరావు, ఉప్పల మురళీ, ఉప్పల ప్రసాద్, బిర్రం ఉదయ్, సతీష్, రామారావు పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న నాయకులు

నిధుల మంజూరులో జాప్యం: సీఐటీయూ

అశ్వారావుపేట: కార్మికుల సంక్షేమ నిధులు సంక్షేమ బోర్డుల్లో తగినంత ఉన్నప్పటికీ ప్రభుత్వం విడుదలలో తీవ్రజాప్యం చేస్తుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అప్పారావు ఆరోపించారు. మంగళవారం పట్టణంలో సీఐటీయూ ఏడవ మండల మహాసభ జరిగింది. ఈ సభలో అప్పారావు మాట్లాడుతూ జీఎస్‌టీ తరువాత నిర్మాణ రంగంపై ప్రభావితంతో కార్మికుల పనిదినాలు తగ్గయాన్నారు. అసంఘటిత కార్మికులకు కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి పిట్టల అర్జున్, ఎం అప్పన్న, కామేశ్వరరావు, విష్ణుకుమారి, నాగమణి, మురళి, నాగేశ్వరరావు, వెంకాయమ్మ, అన్వర్, గురునాధం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అప్పారావు

సీహెచ్‌సీలో స్వచ్ఛపక్వాడ్

అశ్వారావుపేట టౌన్: వ్యవసాయ కళాశాల విద్యార్థులు మంగళవారం స్థానిక కమ్యూనిటీ ప్రభుత్వ ఆస్పత్రిలో స్వచ్ఛ పక్వాడ్‌లో భాగంగా ఆవరణను శుభ్రం చేశారు. ఆసుపత్రి ఆవరణలోని పిచ్చిమొక్కలను తొలగించి, శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి, రెహ్మాన్, సమత పరమేశ్వరి, రాంప్రసాద్ , విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యకరం: సీడీపీవో

చంద్రుగొండ: పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టించడం ఎంతో ఆరోగ్యకరమని సీడీపీవో నిర్మల జ్యోతి తెలిపారు. తల్లిపాల వారోత్సవాల ముగింపులో భాగంగా మంగళవారం సీతాయిగూడెం గ్రామంలో ఇంటింటికి తిరిగి తల్లిపాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్‌వాడీ పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసే పౌష్టికాహారాన్ని మెనూ ప్రకారం అందించాలని సూచించారు. ఆమెతో పాటు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గంగాజలం, సిబ్బంది ఉన్నారు.

వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. **ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్థా: -----**
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: **ఎ**
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాష్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్థా

2. **నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : ------**
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం

3. **శాకాహారి: ఆవు :: మాంసాహారి: ---------**
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: **డి**
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి

4. **రక్తం: ఎరుపు :: బొగ్గు : -----------**
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: **సి**
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది

5. **ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----**
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు

6. **గడియారం: సమయం :: థర్మామీటర్ : -------**
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది థర్మామీటర్

7. **సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : ------**
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్

8. **క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------**
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి

9. **కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------**
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: వంద కిలోగ్రామ్‌లు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.

10. **సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : ------**
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాఖియ వెల్లి
సి) ఇండియన్ షేక్‌స్పియర్ డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్‌స్పియర్

11. **నిరక్షరాస్యత : విద్య :: వరద : -------**
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.

12. **ప్రోటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: ------**
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: పెరుగుదలకు ప్రోటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

- ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్చారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.
- ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. **ADG: CFI :: MPS: ----------**
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించినవి. ADG ని CFI గా రాశారు.
అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I)
అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పందొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది

2. **FDB: HFD :: NLJ : ------------**
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: **బి**

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. **FAME: JEQI :: LOVE: -------**
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

6	1	13	5	12	15	22	5
F	A	M	E	L	O	V	E
+4	+4	+4	+4	+4	+4	+4	+4
J	E	Q	I	P	S	Z	I
10	5	17	9	16	19	26	9

4. **JOY: MQZ :: KNR : -----------**
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
13	17	26	14	16	19

5. **KIG : MMM :: MLK : ----------**
ఎ) QRP బి) PQR సి) OPQ డి) ఏదీకాదు
సమాధానం: **సి**

11	9	7	13	12	11
K	I	G	M	L	K
+2	+4	+6	+2	+4	+6
M	M	M	O	P	Q
13	13	13	15	16	17

6. **HEN : FCL :: IHG: ----------**
ఎ) GFE బి) EFG సి) FGE డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

8	5	14	9	8	7
H	E	N	I	H	G
-2	-2	-2	-2	-2	-2
F	C	L	G	F	E
6	3	12	7	6	5

7. **FENR: DILV :: SALT : ------------**
ఎ)PEJY బి) QFJY సి) QEJY డి) QEJX
సమాధానం: **డి**

6	5	14	18	19	1	12	20
-2	+4	-2	+4	-2	+4	-2	+4
D	I	L	V	Q	E	J	X
4	9	12	22	17	5	10	24

8. **TRK: QPJ :: NKF : ---------**
ఎ) KIE బి) KJF సి) JJE డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

20	18	11	14	11	6
T	R	K	N	K	F
-3	-2	-1	-3	-2	-1
Q	P	J	K	I	E
17	16	10	11	9	5

9. **BOLD: CQOH :: KITE : ----------**
ఎ) LWKJ బి) LKWI సి)KLXJ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ:

2	15	12	4	11	9	20	5
B	O	L	D	K	I	T	E
+1	+2	+3	+4	+1	+2	+3	+4
C	Q	O	H	L	K	W	I
3	17	15	8	12	11	23	9

10. **MNR: GJP :: KPT : ---------**
ఎ) ELR బి) EJP సి) DJP డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

13	14	18	11	16	20
M	N	R	K	P	T
-6	-4	-2	-6	-4	-2
G	J	P	E	L	R
7	10	16	5	12	18

11. **NF: SK :: GJ : ----------**
ఎ) NP బి) PQ సి) LO డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: N పద్నాలుగో అక్షరం, S పందొమ్మిదో అక్షరం (N + 5 = S)
F ఆరో అక్షరం, K పదకొండో అక్షరం (F + 5 = K)
G ఏడో అక్షరం, L పన్నెండో అక్షరం (G + 5 = L)
J పదో అక్షరం, O పదిహేనో అక్షరం (J + 5 = O)
కాబట్టి LO సమాధానం అవుతుంది

12. **RKNI : NHLH :: KIND : ---------**
ఎ) GFED బి) GFLC సి) JFEC డి) ఏదీకాదు
సమాధానం: **బి**

18	11	14	9	11	9	14	4
R	K	N	I	K	I	N	D
-4	-3	-2	-1	-4	-3	-2	-1
N	H	L	H	G	F	L	C
14	8	12	8	7	6	12	3

13. **NRKI : JUIJ :: TFNK : ---------**
ఎ) IUJJ బి) LIPL సి) PILL డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ:

14	18	11	9	20	6	14	11
N	R	K	I	T	F	N	K
-4	+3	-2	+1	-4	+3	-2	+1
J	U	I	J	P	I	L	L
10	21	9	10	16	9	12	12

JOBS ఉద్యోగాలు

యుఐఐసిఎల్

యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యుఐఐసిఎల్)- **అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 696
అర్హత: జూన్ 30 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
వయసు: 18 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.23,000
ఎంపిక: ప్రిలిమ్స్ టెస్ట్, మెయిన్ ఎగ్జామ్ ద్వారా
ప్రిలిమ్స్ టెస్ట్: సెప్టెంబరు 22న
మెయిన్ ఎగ్జామ్: అక్టోబరు 23న
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 14 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.uiic.co.in

ఓఐసిఎల్

ఓరియంటల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్(ఓఐసిఎల్)- **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 300**
పోస్టులు - ఖాళీలు: అకౌంటెంట్స్ 20, యాక్చ్యువరీస్ 2, జనరలిస్ట్స్ 223, లీగల్ 30, ఆటోమొబైల్ ఇంజనీర్స్ 15, మెడికల్ ఆఫీసర్స్ 10.
వయసు: 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష: అక్టోబరు 22న
దరఖాస్తు ఫీజు: రూ.600
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 18 నుంచి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.orientalinsurance.org.in/Career.jsp


బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర - సెక్యూరిటీ ఆఫీసర్ (మేనేజర్) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది
ఖాళీలు: 13
అర్హత: డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఆర్మీ/ నేవీ/ ఎయిర్‌ఫోర్స్/ పారా మిలిటరీ/ పోలీస్ విభాగాల్లో కనీసం అయిదేళ్ల అనుభవం + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. **వయసు:** 25 - 40 ఏళ్ల మధ్య
వేతనం: రూ.31,705 నుంచి రూ.45,950 వరకు
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ప్రొబెషన్: రెండేళ్లు **దరఖాస్తు ఫీజు:** రూ.600
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 12 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డుకాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
వెబ్‌సైట్: www.bankofmaharashtra.in

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31
2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
1) 1770 2) 1771 3) 1772 4) 1773
3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) మన్రో 4) ఎవరూ కాదు
4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
1) మొదటి చార్టర్ చట్టం - 1793
2) రెండో చార్టర్ చట్టం - 1813
3) మూడో చార్టర్ చట్టం - 1883
4) రెగ్యులేటింగ్ చట్టం - 1773
5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు
6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ మెకాలే
7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
1) నెహ్రూ
2) సర్దార్ వల్లభాయ్ పటేల్
3) సుభాష్ చంద్రబోస్
4) ఎవరూకాదు



8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
1) 1858 2) 1859 3) 1860 4) 1861
9. ప్రస్తుత(21వ) లా కమిషన్ చైర్మన్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
3) బల్బీర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు
10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
1) 1853 2) 1828 3) 1829 4) 1830
11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్
12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
1) విలియం బెంటింగ్ 2) లార్డ్ మెకాలే
3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్
13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1856 2) 1857
3) 1859 4) 1860
14. భారతదేశంలో న్యాయ వ్యవస్థ పితామహుడు?
1) లార్డ్ మెకాలే 2) కారన్ వాలిస్
3) విలియం బెంటింగ్
4) లార్డ్ రిప్పన్
15. మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి?
1) రవీంద్రనాథ్ ఠాగూర్
2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) సుభాష్ చంద్రబోస్
4) సురేంద్రనాథ్ బెనర్జీ
16. భారతదేశ మొట్టమొదటి వైస్రాయ్?
1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
3) లార్డ్ రిప్పన్ 4) ఎవరూ కాదు
17. భారతదేశ మొట్టమొదటి రాజ్య కార్యదర్శి?
1) హంటర్ 2) చార్లెస్ ఉడ్స్
3) లార్డ్ మెకాలే 4) ఎవరూ కాదు

పోటీ పరీక్షల ప్రత్యేకం
ఇండియన్ పాలిటీ

18. 1833లో లా కమిషన్ చైర్మన్?
1) లార్డ్ మేయో 2) లార్డ్ మెకాలే
3) లార్డ్ విలియం బెంటింక్ 4) ఏదీకాదు
19. 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడు?
1) మంగళ్‌పాండే 2) తాంతియా తోపే
3) నానా సాహెబ్ 4) కున్వర్‌సింగ్
20. సిపాయిల తిరుగుబాటును జాతీయ తిరుగుబాటుగా అభివర్ణించింది?
1) సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) వి.డి.సావర్కర్
3) నెహ్రూ 4) ఎవరు కాదు
21. పోర్టుఫోలియో విధానాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1857 2) 1858 3) 1859 4) 1862
22. కలకత్తా, బొంబాయి, మద్రాసు హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1859 2) 1860 3) 1861 4) 1862
23. ప్రస్తుతం భారతదేశంలో హైకోర్టుల సంఖ్య?
1) 21 2) 22 3) 23 4) 24
24. రౌలత్ చట్టాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1909 2) 1917 3) 1918 4) 1919
25. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు?
1) దాదాబాయి నౌరోజీ



తాళ్లపెల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

2) సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
3) సత్యేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు
26. భారతదేశంలో 'విభజించు - పాలించు' అనే విధానానికి బీజం వేసిన చట్టం?
1) 1909 చట్టం 2) 1813 చట్టం
3) 1853 చట్టం 4) 1833 చట్టం
27. మత నియోజకవర్గాల పితామహుడు?
1) లార్డ్ మెకాలే 2) మార్లే
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
28. ముస్లింలీగ్ స్థాపన?
1) 1905 2) 1906 3) 1907 4) 1908
29. సూరత్‌లో కాంగ్రెస్ చీలిక?
1) 1906 2) 1907 3) 1908 4) 1909
30. మాంటెంగ్ ప్రకటన ఎప్పుడు వెలువడింది?
1) 1917 ఆగస్టు 20 2) 1917 ఆగస్టు 21
3) 1917 ఆగస్టు 23 4) 1917 ఆగస్టు 25
31. ద్వంద్వ పాలన పితామహుడు ఎవరు?
1) కారన్ వాలిస్ 2) విలియం డ్యూక్
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
32. అలహాబాద్ హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?



1) 1861 2) 1863 3) 1855 4) 1866
33. జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది?
1) 1919 ఏప్రిల్ 13 2) 1919 ఏప్రిల్ 14
3) 1919 ఏప్రిల్ 15 4) 1919 ఏప్రిల్ 16
34. ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1919 2) 1920 3) 1921 4) 1922
35. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటును సూచించిన కమిటీ?
1) లీ కమిటీ 2) హాలీ కమిటీ
3) మాడిమాన్ కమిటీ 4) ఏదీకాదు
36. నెహ్రూ నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930
37. జిన్నా నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930
38. కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?
1) 1930 2) 1931 3) 1932 4) 1933
39. గాంధీ - అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
1) 1930 2) 1931 3) 1932 4) 1933
40. భారత్ నుంచి బర్మాను ఎప్పుడు వేరు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938
41. మౌంట్ బాటన్ ప్రణాళిక ఎప్పుడు వెలువడింది?
1) 1947 జూన్ 3 2) 1947 జూన్ 4
3) 1947 జూన్ 5 4) 1947 జూన్ 6
42. ఆర్‌బిఐని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1934 2) 1935 3) 1936 4) 1937
43. ఆర్‌బిఐకి తొలి భారతీయ గవర్నర్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) చింతామణి ద్వారకానాథ్ దేశ్‌ముఖ్
4) ఎవరూ కాదు
44. ప్రస్తుత(24వ) ఆర్‌బిఐ గవర్నర్ ఎవరు?
1) ఉర్జిత్ పటేల్ 2) రంగరాజన్
3) వై.వి.రెడ్డి 4) ఎవరూ కాదు
45. ఫెడరల్ కోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938
46. భారతదేశంలో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1950 జనవరి 26 2) 1950 జనవరి 27
3) 1950 జనవరి 28 4) 1950 జనవరి 29
47. స్థానిక సంస్థల పితామహుడు ఎవరు?
1) లార్డ్ మెకాలే 2) లార్డ్ రిప్పన్
3) లార్డ్ మేయో 4) ఎవరూ కాదు
48. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
1) 1920 2) 1921 3) 1922 4) 1923
49. కేంద్రంలో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1919 2) 1909 3) 1935 4) 1947
50. రాష్ట్రాల్లో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1909 2) 1919 3) 1935 4) 1947

సమాధానాలు

1) 4	9) 3	17) 2	25) 1	34) 3	43) 3
2) 3	10) 3	18) 2	26) 1	35) 1	44) 1
3) 1	11) 2	19) 1	27) 3	36) 2	45) 3
4) 4	12) 3	20) 3	28) 2	37) 3	46) 3
5) 1	13) 2	21) 3	29) 2	38) 3	47) 2
6) 3	14) 2	22) 4	30) 1	39) 3	48) 2
7) 2	15) 2	23) 4	31) 2	40) 3	49) 1
8) 3	16) 1	24) 4	32) 4	41) 1	50) 3
			33) 1	42) 2	

JOBS ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోని కెన్ ఫిన్ హోమ్స్ లి. - క్లరికల్ కేడర్‌లో **ప్రొబేషనరీ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 30
బ్రాంచ్‌ల వారీ ఖాళీలు: బెంగళూరు 8, చెన్నై 4, హైదరాబాద్ 5, ముంబై 4, జైపూర్ 2, భోపాల్ 1, ఇండోర్ 1, ఢిల్లీ/ నొయిడా/ గ్రేటర్ నొయిడా 5
అర్హత: మే 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీలో ప్రావీణ్యం + కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం ఉండాలి.
వయసు: 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
ప్రొబేషన్: ఏడాది
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
వెబ్‌సైట్: www.canfinhomes.com/jobapplication.php, www.canfinhomes.com

ఇస్రో

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 128
పోస్టులు - ఖాళీలు: లైట్ వెహికిల్ డ్రైవర్ ఎ 50, హెవీ వెహికిల్ డ్రైవర్ ఎ 76, స్టాఫ్ కార్ డ్రైవర్ 2
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.isro.gov.in

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - అప్రెంటిస్‌ల నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 24
డిగ్రీ అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
డిప్లొమా అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటిస్‌లు: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ 3, ఆఫీస్ సెక్రటరీ/ స్టెనోగ్రఫీ 3, పర్చేజింగ్ & స్టోర్ కీపింగ్ 3
అర్హత: అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్: ఏడాది
స్టయిపెండ్: గ్రాడ్యుయేట్స్‌కు రూ.4984, డిప్లొమా అభ్యర్థులకు రూ.3542, టెక్నీషియన్స్‌కు రూ.2758 చెల్లిస్తారు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, వైవా, మెడికల్ టెస్ట్
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
చిరునామా: General Manager/Grey Iron Foundry, Jabalpur - 482009

జెఎన్‌టిబిజిఆర్‌ఐ

జవహర్‌లాల్ నెహ్రూ బొటానికల్ గార్డెన్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జెఎన్‌టిబిజిఆర్‌ఐ)- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 46
పోస్టులు - ఖాళీలు: జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో(బోటనీ 21, బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్ 2, కెమిస్ట్రీ/ బయో కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీ 4, మైక్రో బయాలజీ/ ఇంటిగ్రేటెడ్ బయాలజీ 2, జువాలజీ/ వైల్డ్ లైఫ్ బయాలజీ 1), ప్రాజెక్ట్ అసిస్టెంట్(బోటనీ/ అగ్రికల్చర్/ హార్టికల్చర్ 13), కంప్యూటర్ అసిస్టెంట్ (బోటనీ) 2, సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఫస్ట్‌క్లాస్ మార్కులతో ఎమ్మెస్సీ/ బీఎస్సీ/ బిటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
స్టయిపెండ్: విభాగాన్ని అనుసరించి రూ.19000 నుంచి రూ.25000 వరకు ఇస్తారు.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 36 ఏళ్లు ఉండాలి.
ఇంటర్వ్యూ: ఆగస్టు 22, 23, 24న
వేదిక: JNTBGRI, Karmiancode, PO, Pacha Palode, Thiruvanthapuram 695562
వెబ్‌సైట్: www.jntbgri.res.in

ఆపదలో ఆదివాసీ!



ఇప్పటికీ దరిచేరని అభివృద్ధి ప్రణాళికలు

ఇప్పుడు ఉనికి కోసమే పోరాడాల్సిన దౌర్భాగ్యం..!

ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతంలో ఒరిగిందేంటి..?

వీడని విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి వెతలు

'పోలవరం'లో మునగనున్న అడవిబిడ్డల బతుకులు

భద్రాచలం: స్వాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్దాలు కావస్తున్నా.. అడవితల్లిని నమ్ముకొని జీవిస్తున్న ఆదివాసీల బతుకుల్లో ఏమాత్రం మార్పులేదు. అనేక సమస్యలు వారిని దశాబ్దాల తరబడి వెంటాడుతున్నా.. పరిష్కారానికి ఏ ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో కృషి చేసిన దాఖలాలు లేవన్నది యధార్థం. ఆదివాసీల రక్షణ కోసం రాజ్యాంగంలోనే ఎన్నో చట్టాలు పొందుపరిచారు. అందులో ఐదు, ఆరు షెడ్యూళ్లకు అనుగుణంగా రిజర్వేషన్లు, చట్టాలు రూపొందించబడ్డాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా 1/70 చట్టం(భూ బదలాయింపు చట్టం). ఐదు, ఆరు షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీల స్వయం పాలన కోసం షెడ్యూల్ ప్రాంతాల పంచాయతీరాజ్ చట్టం 1996(పెసా)ను తీసుకొచ్చారు. అయినా.. ఏం లాభం..? అవి కాగితాల్లోనే భద్రంగా ఉన్నాయి తప్ప, సరిగా అమలైన దాఖలాల్లేవు. ఈ పరిస్థితి ఇలాఉంటే.. మరో వైపు ఆదివాసీల సంస్కృతిని ధ్వంసం చేసి, వారి బతుకులను తెగిన గాలిపటంగా మార్చబోతున్న పోలవరం ప్రాజెక్టు వారి మనుగడకే ముప్పుగా తయారైంది...

హక్కుల కోసం దశాబ్దాల పోరు..

ఆదివాసీలు తమ హక్కుల కోసం పోరాడాల్సిన దుస్థితి ఇంకా నెలకొనే ఉంది. ఏజెన్సీ ప్రాంతంలో భూమి, నీరు, అడవి, ఖనిజ సంపద పూర్తిగా అడవినే నమ్ముకొని జీవిస్తున్న ఆదివాసీలదే. ఈ విషయం అందరికీ తెలిసినా.. ప్రభుత్వాల నిర్ణయాలు, పాలకుల అక్రమాలు వారి నుంచి అవన్నీ లాగేసుకుంటున్నారన్నది జగమెరిగిన సత్యం. ఇలాంటి పరిస్థితుల్లో తమ పక్షాన పోరాటం చేసేందుకు సైతం ఎవరూ ఆసక్తి చూపించట్లేదని, ఇక తమకు దిక్కెవరని ఆదివాసీలు వాపోతున్నారు. ఆదివాసీల భూ పరిరక్షణ కోసం ఏర్పాటైన 1/70 చట్టాన్ని ప్రభుత్వాలే ఉల్లంఘిస్తున్నాయని, అభివృద్ధి ముసుగులో కార్పొరేట్ సంస్థలకు రాచబాట వేసి, తమను అడవి నుంచి వెళ్లగొట్టేందుకు తెర వెనుక ప్రయత్నాలు ముమ్మరం అవుతున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు.

దరిచేరని అభివృద్ధి ప్రణాళికలు..

ఏటా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్‌లో ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కోసం రూ.వందల కోట్ల నిధులు ప్రతిపాదిస్తున్నామని చెబుతున్నా.. అవి ఆచరణలో ఆదివాసీలకు చేరడం లేదనే విమర్శలున్నాయి. నేటికీ భద్రాచలం ఏజెన్సీలోని చర్ల మండలం కుర్నపల్లి, పులిగుండాల, కొండవాయి, దుమ్ముగూడెం మండలంలోని పైడిగూడెం, గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో ఎన్నో అవసరమైన గ్రామాలకు రహదారి సౌకర్యం లేదు. వర్షాకాలం వచ్చిందంటే గర్భిణులు, బాలింతలు, రోగులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం.

విద్య, ఉపాధి వెతలు..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి వెతలు ఆదివాసీలను వెంటాడుతున్నాయి. ప్రధానంగా అక్షరాసత్య శాతం మరింతగా మెరుగుపడాల్సిన అవసరం ఉంది. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు, వసతులు కల్పిస్తున్నామని పేర్కొంటున్నా.. ఆచరణలో కనిపించట్లేదనే విమర్శలున్నాయి. వైద్యం విషయానికొస్తే.. జిల్లాలో 29 పీహెచ్‌సీలుండగా అందులో చాలా చోట్ల అత్యవసర సమయంలో వైద్య సేవలు అందడంలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లోనూ తమకు పూర్తిగా అన్యాయమే జరుగుతోందని ఆదివాసీ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

అలంకార ప్రాయంగా ఐటీడీఏ

భద్రాచలం ఐటీడీఏ 1975లో ఏర్పడినప్పటికీ.. ఇప్పటివరకూ దానివల్ల పెద్దగా ఉపయోగం లేదనేది వాదన. ఉమ్మడి రాష్ట్ర, జిల్లాల విభజన అనంతరం భద్రాచలం ఐటీడీఏ పరిపాలన మరింత తీసికట్టుగా తయారైందని అంటున్నారు. ఐటీడీఏ పీవోగాగా ఉన్న రాజీవ్‌గాంధీ హనుమంతు జిల్లా కలెక్టరుగా వెళ్లడతో.. ఏడాది నుంచి పీవో లేని దుస్థితి. ఈ చర్య ఆదివాసీలపై సర్కారుకున్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని ఆదివాసీ సంఘాల నాయకులు పేర్కొంటున్నారు.

పోలవరం గండం..

ఆంధ్రప్రదేశ్ నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుతో ఆదివాసీల బతుకులు అగమ్యగోచరంగా మారనున్నాయి. ఏపీ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల్లోని సుమారు 400 ఆదివాసీ గ్రామాలు నీట మునగనున్నాయి. పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావంతో మరో 140 గ్రామాలు ముంపునకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని తెలంగాణ సాగునీటి రంగ నిపుణుల అభిప్రాయం. ఈ ప్రాజెక్టు వల్ల సంస్కృతి, సంప్రదాయాలతోపాటు, తమ ఉనికికే ప్రమాదం పొంచి ఉందని ఆదివాసీలు ఆందోళన చెందుతున్నారు. ఏ ప్రభుత్వాలూ తమ బతుకు గురించి పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

మూగబోతున్న గళం..

ఆదివాసీల తరపున సీనియర్ ఐఏఎస్ అధికారులు బీడీ శర్మ, ఎస్ఆర్ శంకరన్, న్యాయవాది బాలగోపాల్, మానవ హక్కుల పరిరక్షణ నాయకులు బుర్రా రాములు, ప్రొఫెసర్ జనార్దన్‌రావు వంటివారు దశాబ్దాల పాటు ఆదివాసీల తరపున తమ గళాన్ని వినిపించారు. ఇటీవల ఆ మహనీయులు మరణించడంతో.. తాము దిక్కులేని వారమయ్యామని ఆదివాసీలు మనోవేదన చెందుతున్నారు. ఒక సంఘంగా ఒక భూమ్మీద బతుకుతూ.. తమ బతుకులనే ధ్వంసం చేయడం అన్యాయమని, ఈ దారుణానికి ఒడిగట్టొద్దని వేడుకుంటున్నారు. తమకు బతుకునివ్వాలని, తమను బతకనివ్వాలని రెండు చేతులూ జోడిస్తున్నారు...



తాగునీటికి తప్పని ప్రయాస..



వికసించని ఆశలు.. మోడువారిన బతుకులు..



అడవి బిడ్డల భవంతులు ఇవే..



కూటి కోసం వేట తిప్పలు..

'ఆదివాసీ దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి'

పినపాక: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఏడూళ్లబయ్యారం క్రాస్ రోడ్డు నుంచి పినపాక వరకు ఆదివాసీలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దారు కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ... ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ చట్టాలను అమలు చేయకపోవడం దారుణమన్నారు. 1/70 యాక్ట్, పీసా, ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అడవి సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే యత్నాలను మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాటబోయిన నాగేశ్వరరావు, చిన లక్ష్మయ్య, గోవర్ధన్, మడవి రమేష్, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, ప్రభాకర్, నాగేశ్వరరావు, సర్వేశ్వరరావు, రమణయ్య, వాసు, ముత్యాలు, జోగయ్య పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసీలు

రామయ్య నిత్యకల్యాణాలు పునఃప్రారంభం

భద్రాచలం: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో మంగళవారం నుంచి నిత్య కల్యాణాలు పునఃప్రారంభమయ్యాయి. ఈ నెల 3 నుంచి 7 వరకు పవిత్రోత్సాలను పురస్కరించుకొని నిత్య కల్యాణాలను దేవస్థానం అధికారులు నిలిపివేశారు. మంగళవారం నిత్య కల్యాణాలు యథావిధిగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారిని మేళతాళాలతో బేడా మండపానికి తీసుకొచ్చి, నిత్య కల్యాణం నిర్వహించారు. ఈ సమయంలో విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యోక్తధారణ, శుభ ముహూర్తం, మాంగల్యధారణ, తలంబ్రాలు, ఆశీర్వచనం నిర్వహించారు. ఇదిలాఉండగా.. చంద్రగ్రహణం నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు రామాలయాన్ని మూసేసి, మంగళవారం ఉదయం 3 గంటలకు తెరిచి శుద్ధి చేశారు. అనంతరం గోదావరి నుంచి తెచ్చిన తీర్ధ బిందెతో సంప్రోక్షణ నిర్వహించారు. తరువాత భక్తులను దర్శనానికి అనుమతించారు.



రామయ్యను తీసుకొస్తున్న దృశ్యం



ఖైరతాబాద్ గణేశుడి వద్ద ఎన్టీఆర్



విభిన్న రూపాల్లో గణపతి



2016లో

గణపతి ఘన చరిత్ర

● 63 సంవత్సరాల నుంచి విభిన్న రీతుల్లో భక్తులకు దర్శనం...



మన హైదరాబాద్‌లో ఖైరతాబాద్ అనగానే భారీ గణపతి గుర్తుకొస్తాడు. ఆనాడు స్వాతంత్ర్యోద్యమ సమయంలో భారతీయులందరినీ సమైక్య పరచాలని స్వాతంత్ర్య సమరయోధుడు బాల గంగాధర్ తిలక్ మన దేశంలో వినాయక ఉత్సవాలు, సామూహిక నిమజ్జనాలను ప్రారంభించారు. హైదరాబాద్‌లో ఈ గణేష్ ఉత్సవాలు 1954లో ప్రారంభమయ్యాయి. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం విభిన్నరూపాల్లో గణనాథుడు భక్తులకు దర్శనమిస్తున్నాడు. ఉత్సవాలు వైభవంగా జరగడంలో సీఎల్పీ మాజీ నేత పి. జనార్దన్‌రెడ్డి ప్రధాన పాత్ర పోషించారు. ఉత్సవాలు మొదలు పెట్టి 2015కి 60సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఎత్తును అప్పటి నుంచి ఒక్కో అడుగు తగ్గిస్తున్నారు.

ఖైరతాబాద్ : అప్పట్లో హైదరాబాద్‌లో కేవలం మూడుచోట్ల వినాయక ఉత్సవాలు జరిగేవి. గౌలీగూడ చమన్, ఖైరతాబాద్‌తో పాటు బేగంబజార్‌లో ఉత్సవాలను ప్రారంభించారు. ఖైరతాబాద్‌లో సింగరి శంకరయ్య అనే వ్యక్తి 1954లో గణేష్ ఉత్సవాలను ప్రారంభించారు. మొదటి సంవత్సరం హుస్సేన్‌సాగర్ తీరం, పవర్ హౌస్‌ల సమీపంలో ఉన్న వినాయకుడి ప్రాచీన గుడి వద్ద ఈ ఉత్సవాలను ప్రారంభించారు. అప్పుడు ఒక్క అడుగు ఎత్తుతో గణేషుడిని తయారుచేయించి స్థానికులు పూజలు చేసిన అనంతరం పక్కనే ఉన్న హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేసేవారు. ఈ ఉత్సవాలకు నగరంలో ఆదరణ లభించడంతో ఖైరతాబాద్‌లో వినాయకుడి ఎత్తును పెంచడం ప్రారంభించారు.

ఈ సంవత్సరం 63వ సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ 60 సంవత్సరాల అనంతరం ఒక్కో అడుగు తగ్గిస్తామని ప్రకటించి 2015లో 59 అడుగులు, 2016లో 58 అడుగులుగా వినాయకుడిని తయారుచేయగా ఈ సంవత్సరం 57 అడుగులు చేస్తామని తెలిపినా విగ్రహం ఎత్తు బేస్‌తో కలిపితే 60 అడుగులైంది.

ఖైరతాబాద్‌లో విభిన్న గణపతులు.....

ఖైరతాబాద్‌లో భక్తుల విశ్వాసంమేరకు, ప్రజాభిప్రాయం, వేద పండితుల సూచనల మేరకు విగ్రహాలను తయారుచేస్తారు...ప్రతి సంవత్సరం ఆ కాలానికి అనుగుణంగా వినాయకుడిని ఏ రకంగా పూజిస్తే మేలు కలుగుతుందో ఆ వినాయకుడిని తయారుచేస్తారు.

ఇందులో విశేష ఆదరణ పొందిన వాటిల్లో విశ్వరూప గణపతి, మత్స్య గణపతి, సిద్ధిబుద్ధి గణపతి, మహానాగ గణపతి, గోమాత గణపతి,హంస గణపతి , సింహ వాహన గణపతి, శివ పార్వతుల గణపతి, కలశ గణపతి,శివ లింగ గణపతి, ఎలుక వాహన గణపతి, పంచముఖ గణపతి, అభయ గణపతి, ద్విముఖ గణపతి, త్రిముఖ గణపతి,విష్ణురూప గణపతి, శంఖు గణపతి, అశ్వవాహన గణపతి, సర్ప గణపతి, గరుడ వాహన గణపతి, త్రిశక్తి మయ మోక్ష గణపతి, గోనాగ చతుర్ముఖ గణపతి, శక్తి పీఠ శివ నాగేంద్ర గణపతి, మూషిక వాహన వినాయకుడు, సర్ప సింహాసన వినాయకుడు పేరు గాంచాయి.

పీ జనార్దన్‌రెడ్డి సహకారం వల్లే ఉత్సవాలకు పేరు.....

● ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్న ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ......



ఖైరతాబాద్‌లో ఉత్సవాల వెనుక 1975 నుంచి దివంగత కాంగ్రెస్ సీఎల్పీ మాజీ నేత పి జనార్దన్‌రెడ్డి సహకారం ఎంతగానో ఉండేది. అప్పట్లో సింగరి శంకరయ్యకు సహాయం చేసిన పి జనార్దన్‌రెడ్డి శంకరయ్య మరణానంతరం ఉత్సవాలు నిర్వహిస్తున్న సింగరి సుదర్శన్‌కు అండగా నిలిచారు. అప్పట్లో కొన్ని ప్రభుత్వాలు ఖైరతాబాద్ గణపతి ఎత్తుపై ఆంక్షలు విధించడంపై పీజేఆర్ పోరాడి ఎత్తు తగ్గించేది లేదని వాదించి ఉత్సవ కమిటీకి అండగా నిలిచారు. అప్పట్లో ఖైరతాబాద్ గణపతి ఈ ప్రాంతంలో నెలరోజుల పాటు ఉండి అనంతరం నిమజ్జనానికి తరలేవారు. జనార్దన్‌రెడ్డి కృషి వల్లే ఈ గణపతి ప్రాంగణంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆర్అండ్‌బీ శాఖ, పోలీసు శాఖ, మునిసిపల్ శాఖ , ఇరిగేషన్ శాఖ, పీడబ్ల్యూ వర్క్‌షాపు, తదితర శాఖల సమన్వయంతో నిమజ్జనానికి తరలించేవారు. 2016లో కూడా గణపతి ఎత్తును తగ్గించాలని ప్రభుత్వ యంత్రాంగం ఉత్సవ కమిటీపై తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చింది. గణేశ్ పండుగ నిర్వాహకులు ఉద్యమించడంతో ఎత్తు విషయంలో విధించిన ఆంక్షలను ప్రభుత్వ యంత్రాంగం వెనక్కి తీసుకుంది. ఖైరతాబాద్ గణపతిని పూజించడం సెంటిమెంట్‌గా మారడంతో ప్రభుత్వం ఈ గణపతి వద్దన్ని ఏర్పాట్లను చేస్తోంది.







ఆంధ్రజ్యోతి కొత్తగూడెం

4

బుధవారం 9 ఆగస్టు 2017

కొత్తగూడెం, పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, జూలూరుపాడు

అభివృద్ధి పేరుతో ఆదివాసీల అణిచివేత: పీడీఎస్‌యూ

పాల్వంచ టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో ఆదివాసీ గూడేలను ధ్వంసం చేస్తూ ఆదివాసీలను అణిచివేతకు గురి చేస్తున్నాయని పీడీఎస్‌యూ నాయకులు వి. సురేష్‌కుమార్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ ఆదివాసీ హక్కుల పోరాట దినం సందర్భంగా పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి సోములగూడెం అడ్డరోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆదివాసీల అభివృద్ధిని ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి. ముజాహిద్, అన్వేష్, నవీన్, వీరభద్రం, స్వరూప, శిరీష తదితరులు పాల్గొన్నారు.

కిన్నెరసానిలో పోలీస్‌ఠాణా

- పాల్వంచ రూరల్ స్టేషన్ తరలింపు
- ఉత్తర్వులు జారీ...

కొత్తగూడెం క్రైం: కిన్నెరసానిలో పోలీస్‌స్టేషన్ ఏర్పాటు కానుంది. పాల్వంచ మండల పరిధిలోని రూరల్ పోలీస్‌స్టేషన్‌ను అక్కడికి తరలించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే జలగం వెంకటరావు ఆయనకు కిన్నెరసాని పర్యాటక ప్రాంతంలో పోలీస్‌స్టేషన్ అవసరాన్ని వివరించారు. కిన్నెరసాని అందాలను వీక్షించేందుకు తెలంగాణలోని వివిధ జిల్లాలు పలు రాష్ట్రాల నుంచి వస్తుంటారని, వారితో పాటు పుణ్యక్షేత్రమైన భద్రాచలం రాముల వారిని దర్శించుకున్న భక్తులు సైతం అధికసంఖ్యలో కిన్నెరసానికి వస్తుంటారని తెలిపారు. అక్కడికొచ్చే పర్యాటకులకు అందుబాటులో ఉండేవిధంగా పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు అవసరమైన 12 ఎకరాల ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉందని ఎమ్మెల్యే వెంకటరావు పేర్కొనడంతో హోంమంత్రి నాయిని సానుకూలంగా స్పందించారు. గ్రామీణులకు అందుబాటులో ఉండేలా రూరల్ పోలీస్‌స్టేషన్‌ను కిన్నెరసానికి తరలించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో గ్రామీణుల సమస్యలు కొంత మేరకు తీరనున్నాయి. ఆరు నెలలుగా పాల్వంచలోని కిన్నెరసాని పర్యాటక ప్రాంతాన్ని సుమారు 45 వేల మంది పర్యాటకులు వీక్షించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. కిన్నెరసానిలో పర్యాటకులకు ఆకర్షించేందుకు టూరిజంశాఖ ఇప్పటికే పలు కీలక నిర్ణయాలు తీసుకోవడంతో పాటు కిన్నెరసానిలో బోటింగ్ కూడా ఏర్పాటు చేసింది. ఫుడ్‌కోర్టు కాటేజీలను సైతం నిర్మించేందుకు పర్యాటకశాఖ ఇప్పటికే చర్యలు చేపట్టింది. వరుస సెలవుదినాల్లో ఎక్కువ సంఖ్యలో పర్యాటకులు కుటుంబసమేతంగా విచ్చేయడం పరిపాటిగా మారుతోంది. కిన్నెరసానిలోనే రూరల్ పోలీస్‌స్టేషన్ నిర్మాణం జరిగితే పర్యాటకుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు. కలెక్టర్, ఎస్పీకి జీవో ప్రతులను సైతం ఫ్యాక్స్ ద్వారా పంపడంతో కిన్నెరసానిలో పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని భావించే పర్యాటకుల ఆశలు నెరవేరినట్లయింది. కాగా పోలీస్‌స్టేషన్‌ను కిన్నెరసానికి తరలిస్తూ ఉత్తర్వులిచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డికి ఎమ్మెల్యే జలగం వెంకటరావు ధన్యవాదాలు తెలిపారు.



కిన్నెరసానిలో ఓ ప్రదేశం...

రామవరం సమస్యలకు పరిష్కారం చూపండి

- కలెక్టర్‌కు సీపీఐ ప్రతినిధి బృందం వినతి

కొత్తగూడెం టౌన్: రామవరం పరిధిలో ఆరు వార్డుల ప్రజల నుంచి అందిన సమస్యల దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కారం చూపాలని సీపీఐ ప్రతినిధి బృందం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతును కోరింది. 11 రోజులపాటు జరిగిన జనఘోష దీక్షల సందర్భంగా ప్రజల నుంచి అందిన దరఖాస్తులను మంగళవారం కలెక్టర్‌కు సమర్పించారు.ఇళ్లు, ఇంటి స్థలాలకు పొజిషన్ సర్టిఫికెట్లు, కొత్త ఇళ్లకు నెంబర్లు కేటాయించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇంటి నెంబర్లు కేటాయించకపోవడం వల్ల విద్యుత్, నీటి పంపు కనెక్షన్ ఇచ్చేందుకు ఆటంకాలు ఏర్పడుతున్నాయన్నారు. వార్డుల్లో పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉందని, ప్రజలు విష జ్వరాల బారిన పడి మంచం పడుతున్నారని, వీధి దీపాలు, అంతర్గత రోడ్లు ఛిద్రమై ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వివరించారు. పదవీ విరమణ పొందిన అనంతరం కార్మికులు నివసించే క్వార్టర్‌ను ఆ కార్మికుడికే కేటాయించేలా సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించాలని, వార్డుల్లో సులభ్ కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు. పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు మంజూరు చేయాలని, నీటి సమస్య పరిష్కరించాలని కోరారు. ప్రతినిధి బృందం అందించిన సమస్యల వినతి పత్రాలు, సమస్యలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరితగతిన పరిష్కరించేందుకు హామీనిచ్చినట్లు నాయకులు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన ప్రతినిధి బృందంలో సీపీఐ పట్టణ కార్యదర్శి వై. శ్రీనివాసరెడ్డి, నాయకులు కంచర్ల జమలయ్య, పెయ్యాల రంగారావు, మునిగడప వెంకటేశ్వర్లు, ఫహీం, షమీ పాల్గొన్నారు.



దరఖాస్తులను కలెక్టర్‌కు అందజేస్తున్న సీపీఐ నాయకులు

పాత పెన్షన్ పునరుద్ధరించాలి

కొత్తగూడెం టౌన్: ఉద్యోగులను మానసిక వేదనకు గురి చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధంచాలని యూఎస్‌పీ ఎస్ (టీపీటీఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి. ముత్తయ్య డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి సంఘం దశల వారీ పోరాటాల్లో భాగంగా కొత్తగూడెం, సుజాతనగర్ తహసీల్దార్లకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ పొందడం ఉద్యోగి హక్కుని, రిటైరైన ఉద్యోగులు, వారి కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యతన్నారు. అక్టోబర్ 1 పెన్షన్ విద్రోహదినంగా పాటిస్తూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి ధర్నాలు, ర్యాలీలు నిర్వహించాలన్నారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్. కృష్ణ, ఎన్.వెంకటేశ్వర్లు, బి. హన్మంతు, మాధవరావు, టీపీటీఎఫ్ నాయకులు సత్యనారాయణ, రమేష్ పాల్గొన్నారు.

సినిమాలు

కొత్తగూడెం

- దుర్గా: ఫిదా
- పూర్ణ: గౌతమ్‌నంద
- పరమేశ్వరి: మాయామాల్
- విశ్వరూప: వాసుకి
- మహేశ్వరి: దర్శకుడు

పాల్వంచ

- వెంకటేశ్వర ఫిదా
- వేణుగోపాల్ నక్షత్రం
- శాంతి గౌతమ్‌నంద

ప్రధాన ఆసుపత్రి

సూపరింటెండెంట్
డాక్టర్ జనార్దన్ 8008553195
బుధవారం డ్యూటీ డాక్టర్
రూబీజాక్సన్

గ్యాస్ సమాచారం

కొత్తగూడెం ఇండియన్ గ్యాస్ గోడౌన్ నుంచి 7న గ్యాస్ బుక్ చేసుకున్న వారికి 14న సిలిండర్ అందజేస్తారు.
గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్
9848824365

రైతు బజార్ ధరలు

కిలోకి (రూ.ల్లో)		క్యాబేజీ	30
టమోట	50	ఉల్లిగడ్డలు	15
పచ్చిమిర్చి	50	(రైతుబజారు)	
వంకాయ	40	గోరుచిక్కుళ్లు	30
బెండకాయ	40	చామగడ్డ	50
కాకరకాయ	40	అలుగడ్డ	20
బోడకాకర	180	క్యారెట్	80
బీరకాయ	30	తెల్లవంకాయ	30
దొండకాయ	15	తోటకూర	4
చిక్కుళ్లు	40	కొత్తిమీర	20
దోసకాయ	20	చుక్కకూర	3
సొరకాయ	12	బచ్చలకూర	3

పోలీస్ సమాచారం

- డీఎస్పీ 9440795310
- వన్‌టౌన్ సీఐ 9440795314
- టు టౌన్ సీఐ 9440904304
- త్రీ టౌన్ సీఐ 9440904305
- ఓఎస్‌డీ 9440795302

జాతీయ యోగా పోటీల్లో అవార్డుల పంట



అవార్డులు సాధించిన విద్యార్థులతో యోగ గురువు రాంబాబు

పాల్వంచ టౌన్: బెంగళూరులో జరిగిన జాతీయ స్థాయి యోగ పోటీల్లో పాల్వంచ శ్రీరామ్స్ పతంజలి యోగఅకాడమీ విద్యార్థులు అవార్డుల పంట పండించారు. మంగళవారం తెలిపారు. ఈనెల ఆరోతేదీన బెంగళూరులో శివ జ్యోతి యోగ కేంద్రం, థెరపీ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఓపెన్ యోగ చాంపియన్ షిప్ నిర్వహించారు. ఈ పోటీల్లో పలు రాష్ట్రాల నుంచి 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పాల్వంచ అకాడమీ విద్యార్థులు అండర్-12 లో కే. గీత వర్షిణి, ఎ. లక్ష్మీ ప్రియ, అక్షర, అధిర, సహస్ర, హిమశ్రీ ప్రథమ స్థానం సాధించారు. శ్రీకర్, అనిరుధ్ సాయి, వంశీ కృష్ణ, ద్వితీయ స్థానం సాధించారన్నారు. 12 ఏళ్లపై బాల, బాలికల విభాగంలో పవన్ కుమార్, యశ్వంత్, ప్రమీద్, అలక్య, వైష్ణవి, బి. వైష్ణవి, ప్రథమ స్థానం సాధించారన్నారు. యోగ గురువు ఎ. రాంబాబుకు యోగరత్నం అవార్డు, ట్రైనీ కే. రమేష్‌కు యోగ కళాసాధక అవార్డు మరో ట్రైనీ ఎ. సరస్వతి, కే. అలక్యకు యోగసాధకి అవార్డులు లభించాయన్నారు. అవార్డులు సాధించిన విద్యార్థులను గురువు రాంబాబు, తల్లిదండ్రులు అభినందించారు.



కార్యాలయాన్ని సందర్శించిన రిజిస్ట్రార్ ఎస్‌కె మీరాస్

సబ్ రిజిస్ట్రార్‌కు...రిజిస్ట్రార్

కొత్తగూడెం టౌన్: కొత్తగూడెం సబ్ రిజిస్ట్రర్ కార్యాలయాన్ని మంగళవారం ఖమ్మం జిల్లా రిజిస్ట్రార్ ఎస్‌కే. మీరాస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో 47-ఎ స్టాంప్ చట్టం కింద పెండింగ్ దరఖాస్తులను ఆయన పరిశీలించారు. ఈ ఏడాది తమ తొమ్మిది కోట్ల ఆదాయం టార్గెట్ కాగా జూలై వరకు రూ. 3.3 లక్షల వసూలు చేసినట్లు సబ్ రిజిస్ట్రార్ బి. ఆనంద్ ఆయనకు వివరించారు. డ్రాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ ద్వారా వచ్చే ఆదాయం, వివాహ ధ్రువీకరణ పత్రాలు, మార్కెట్ విలువల సర్టిఫికెట్లు, ఈసీలు, దస్తావేజుల నకలు కాపీలను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

కార్పొరేట్‌కు ఊడిగం చేస్తున్న పాలకులు: ఏఐఎస్ఎఫ్

జూలూరుపాడు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ విద్య సంస్థల యాజమాన్యాలకు కొమ్ముకాస్తున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు జేడీ చంటి ఆరోపించారు. జూలూరుపాడులో మంగళవారం జరిగిన మండల మహాసభలో ఆయన మాట్లాడారు. జిల్లా సహాయ కార్యదర్శి షేక్ చాంద్‌పాషా రాష్ట్రంలో 29,375 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, 22 వేలకు పైగా పాఠశాలల్లో మౌలిక వసతులు లేవని, మరో 11,883 పాఠశాలల్లో మరుగుదొడ్లు ఉన్నా, నీటి వసతులు లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని వాపోయారు. ఫీజుల నియంత్రణకు పాలకులు చట్టాలు చేయాలన్నారు. విద్యార్థులు సమసమాజ స్థాపనకై ఉద్యమించాలని కోరారు.ఈ మహాసభలో సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ చాంద్ పాషా, ఎస్‌కె. నాగుల్‌మీరా, నాయకులు కంచర్ల రాజు, దేవినేని జనార్ధన్, సీహెచ్. సతీష్, రమేష్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



మహాసభలో మాట్లాడుతున్న చంటి

15 లోగా రుణాలకు దరఖాస్తులు చేసుకోవాలి: ఎంపీడీవో

జూలూరుపాడు: ఎస్సీ, ముస్లిం, క్రిష్టియన్ మైనార్టీల ఉపాధి కోసం మంజూరైన రుణయూనిట్లు పొందేందుకు 15నాటికి అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో భారతి కోరారు. మంగళవారం తన కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. అధికంగా ఎస్సీలకు 51 యూనిట్లు, ముస్లిం మైనార్టీలకు రెండు, క్రిస్టియన్, మైనార్టీలకు ఒకో యూనిట్ కేటాయించారన్నారు. ఇప్పటికే ఎస్సీ లబ్ధిదారులు రుణాల కోసం 400ల మందికిపైగా దరఖాస్తులు అందించారని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి, కుల, ఆదాయ, ఆధార్, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలను జతపరిచి ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని ఎంపీడీవో సూచించారు.



ఆత్మీయసమ్మేళనంలో పాల్గొన్న ఉద్యమకారులు

తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

పాల్వంచ: అనేక పోలీసు కేసులను నిర్బంధాలను ఎదుర్కొని తెలంగాణ సాధన కోసం పనిచేసిన ఉద్యమ కారులను ప్రభుత్వం గుర్తించాలని తెలంగాణ ఉద్యమ కారుల సంఘ నాయకులు రషీద్, బుడగం నాగేశ్వరరావు, చీకటి కార్తీక్ డిమాండ్ చేశారు. గట్టాయిగూడెంలో మంగళవారం జరిగిన తెలంగాణ ఉద్యమకారుల అత్మీయ సమ్మేళనంలో వారు మాట్లాడారు. ఉద్యమ సమయంలో పనిచేసిన వారికి విద్యార్హతతో సంబంధం లేకుండా ఉద్యోగం ఇవ్వాలని, 50సంవత్సరాలు పైబడిన వారికి ఉపాధి కల్పించాలని, రూ. అయిదు లక్షల వడ్డీలేని రుణాలు ఇవ్వాలని, ఆరోగ్యకార్డులు అందించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో హుస్సేన్, ఐలయ్య, రవి గౌడ్, పెద్దిబాబు, గౌష్‌పాషా, ఉబ్బనశ్రీను, వెలగ శ్రీను, కేశుపాక ముత్తయ్య, ఆషీప్, రహీం, పాషా, అంజాద్ పాల్గొన్నారు.

సారా బెల్లం పట్టివేత

పాల్వంచ రూరల్: ఒంగోలు నుంచి పాల్వంచ మండలంలోని నాగారానికి తరలిస్తున్న సారా బెల్లాన్ని పాల్వంచ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. నాగారం గ్రామానికి చెందిన ఎల్.మోహన్ సారాబెల్లం తీసుకువస్తున్నారు. సమాచారం మేరకు మంగళవారం తెల్లవారు జామున బస్సును నాగారం బస్టాండ్ సెంటర్‌లో బెల్లం దిగుమతి చేస్తుండగా రూరల్ ఎస్ఐ బి.సత్యనారాయణ కాపుకాసి పట్టుకున్నారు. 65కేజీల బెల్లం, 15కేజీల పటికను స్వాధీనం చేసుకొని నిందితుడ్ని ఎక్సైజ్ శాఖ అధికారులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

నేడు పట్టుబడిన వాహనాల వేలం

పాల్వంచ: నాటుసారాయిని అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన వాహనాలను ఎక్సైజ్ కార్యాలయంలో బుధవారం వేలం వేస్తున్నామని ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్ మంగళవారం తెలిపారు. ఆసక్తిగల వారు ఉదయం 9గంటల కార్యాలయం వద్దకు హాజరు కావాలని ఓ ప్రకటనలో కోరారు.

శ్మశానవాటికకు రూ.10 లక్షలు:ఏపీవో

జూలూరుపాడు:జూలూరుపాడులోని శ్మశానవాటికలో సౌకర్యాలను కల్పించేందు కు ప్రభుత్వం రూ.10 లక్షల నిధులను కేటా యించిందని ఈజీఎస్ ఏపీవో ఎస్‌కె. జమీర్‌పాషా తెలిపారు. మంగళవారం జూలూరుపాడులోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం కేటాయించిన నిధులతో శ్మశాన వాటికలో మరుగుదొడ్లు, తాగు నీటి వసతి, రేకుల షెడ్ సమకూరుస్తామన్నారు.

మధును తక్షణమే విడుదల చేయాలి: ఎన్డీ

జూలూరుపాడు: ఎన్డీ రాష్ట్ర నాయకుడు, రీజియన్ కార్యదర్శి మధుపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి తక్షణమే విడుదల చేయాలని ఎన్డీ మండల కార్యదర్శి వై.గోపాలరావు కోరారు. మధును విడుదల చేయాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర కమిటీ, రీజియన్ కమిటీలు ప్రచురించిన వాల్‌పోస్టర్లను మంగళవారం జూలూరుపాడులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మధుపై పెట్టిన రాజద్రోహం, ఉపా కేసులను ఎత్తివేయాలని, ప్రజల కోసం పని చేస్తున్న ప్రజా నాయకున్ని నిర్భందించడం సరైనదికాదన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు వల్లోజి రమేష్, తెల్లం వెంకటేశ్వర్లు, నరసింహారావు, వై.నాగూల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

కార్మికుడు నాగేశ్వరరావుది శ్రీకాంతాచారి తెగువ

- మరో ఘటన జరక్కముందే అందరినీ క్రమబద్ధీకరించాలి
- కేటీపీఎస్ ఎదుట నేతల హెచ్చరిక
- సీఈకి వ్యతిరేకంగా నినాదాలు

కేటీపీఎస్(పాల్వంచ):తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంతాచారి నిలువెల్లా కాలి పోతూరాష్ట్రాన్ని సాధించాడని అదే స్పూర్తితో విలీన జాబితాలో పేరు లేని వారందరికీ స్థానం కల్పించాలనే తెగువను నాగేశ్వరరావు చూపాడని నాయకలు వనమా వెంకటేశ్వరరావు, కూనంనేని సాంబశివరావు అన్నారు. ఐదో దశలో తనకు ఉద్యోగం రాదనే మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడిన నాగేశ్వరరావు మృతదేహంతో నిర్వహించిన ధర్నా వద్ద వారు మాట్లాడా రు. కొందరు అధికారుల తీరు కారణంగానే వందలాది మంది కార్మికులకు అన్యాయం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా మిగిలిన కాంట్రాక్టు కార్మికులందరికీ విలీన జాబితాలో స్థానం కల్పించాలని లేకపోతే మరో ఘటన జరిగే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. ఈ క్రమంలో చీఫ్‌ఇంజనీర్ వచ్చి సమాధానం చెప్పాలని నినాదాలు చేయడంతో సీఈ మూర్తి వచ్చి బాధితులతో మాట్లాడే ప్రయత్నం చేశారు. ఈసందర్భంలో కార్మికులు ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముందుకు దూసుకురావడంతో సీఐ షకూర్ స్పందించి.. ఆయనను సెక్యూరిటీ కార్యాలయానికి తీసుకువెళ్లారు. అనంతరం నాయకులే వెళ్లి సీఈతో చర్చలకు ఉపక్రమించారు. కుటుంబానికి రూ.1కోటి నష్టపరిహారం ఇవ్వాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, విలీన జాబితాలో అందరికీ స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. వీటిలో కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేందుకు అంగీకారం తెలిపినట్లు తెలిసింది. మిగతా డిమాండ్‌లు ఒక కొలిక్కి రాకపోవడంతో రాత్రి వరకు మృతదేహంతో ఆందోళన జరుగుతూనే ఉంది. కార్మికుడి కుటుంబానికి పలు కార్మిక సంఘాల నేతలు దుర్గాఅశోక్, బొల్లేపల్లి రాంబాబు, గౌరైవేణుగోపాల్, కట్టామల్లిఖార్జున్, ఎస్.సుధీర్, కట్టాశ్రీధర్, కొమరవెల్లి రవీందర్, మజీద్, పివివెంకటేశ్వరరెడ్డి, అప్పారావు, చారుగుండ్ల రమేష్, డోలి శ్రీను, గంటాసత్యం, కేశబోయిన కోటేశ్వరరావు, అంజయ్య, పెద్దపాక సత్యం, జాలె కరుణాకర్‌రెడ్డి, శ్రీను, పాశంరవి, గుత్తుల సత్యనారాయణ, బొల్లేపల్లి రాంబాబు, కొమరవెల్లి రవీందర్, పార్టీల నాయకులు ఉప్పుశెట్టి రాహుల్, రమణమూర్తి నాయుడు, కాసులవెంకట్ తదితరులు ఉన్నారు.



మృతదేహంతో ఆందోళనలో పాల్గొన్న నాయకులు

రెవెన్యూ ఉద్యోగుల మాసపత్రిక..ఓ దిక్సూచి: జేసీ

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: రెవెన్యూ ఉద్యోగులకు దిక్సూచి మాసపత్రిక ఉపయోగపడుతుందని సంయుక్త కలెక్టర్ రాంకిషన్ అన్నారు. తన చాంబర్‌లో మంగళవారం ఆయన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ పత్రికతో ఉద్యోగుల పాలనా వ్యవస్థకు, ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. గ్రామస్థాయిలోనూ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరు ఈ పుస్తకాన్ని చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో కిరణ్‌కుమార్, ఆర్డీవో రవీంద్రనాథ్, ఏవో మస్తాన్‌రావు, టీజీటీఏ జిల్లా అధ్యక్షుడు బి. గనియా, ఎస్. అశోక చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



మాసపత్రికను ఆవిష్కరిస్తున్న జేసీ రాంకిషన్


20న ఉచిత వైద్య శిబిరం

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: కొత్తగూడెంలోని సురక్ష హస్పటల్‌లో 20న ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని హస్పటల్ నిర్వాహకుడు డాక్టర్ జి. రవిబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినికిడి సమస్యతో బాధపడుతున్న వారి కోసం ప్రత్యేకంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉచితంగా పరీక్షలు చేసి అర్హులైన వారికి అక్టోబర్ రెండో తేదీ రాష్ట్ర ప్రత్యేక అధికార ప్రతినిధి (ఢిల్లీ) తేజావత్ రామచంద్రు (రిటైర్డ్ ఐఎఎస్)తో వినికిడి మిషన్లను అందజేస్తామన్నారు. వినికిడి లోపం ఉన్న బాధితులు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు చికిత్సలు ఉంటాయన్నారు. వైద్యంకోసం వచ్చేటప్పుడు తప్పని సరిగా ఆధార్‌కార్డు, ఓటరు కార్డు జిరాక్స్, ఒర్జినల్ తీసుకుని ముందుగా వారి పేర్లను రిజిస్ట్రర్ చేయించుకోవాలని డాక్టర్ సూచించారు.

ఫిల్టర్‌బెడ్ ప్రాంగణంలో.. ట్రాన్స్‌కో విద్యుత్‌లైన్

- కేటీపీఎస్ ఏడోదశ కోసమే: ఏడీఈ సాంబిరెడ్డి

పాల్వంచ టౌన్: పాల్వంచ పట్టణానికి మంచినీరందించే ఫిల్టర్ బెడ్ ప్రాంగణం నుంచి విద్యుత్ టవర్ లైన్ నిర్మాణం చేపట్టారు. పట్టణ సమీపంలోని కరకవాగు ప్రాంతంలో ఉన్న ఫిల్టర్ బెడ్ ప్రాంగణంలో హరితహారంలో భాగంగా మొక్కలను సైతం పెంచారు. కేటీపీఎస్ ఏడో దశ ద్వారా ఉత్పత్తయిన విద్యుత్ సరఫరా కోసం 400కేవీ టవర్ లైన్ నిర్మాణంలో భాగంగా టవర్ నిర్మిస్తున్నారు. ఇందుకోసం ఫిల్టర్ బెడ్‌కు ఉన్న ప్రహరీ సైతం కూల్చివేశారు. ఈ విషయమై పనులను పర్యవేక్షిస్తున్న ట్రాన్స్‌కో ఏడీఈ సాంబిరెడ్డి మాట్లాడుతూ కేటీపీఎస్ ఏడో దశ నిర్మాణం ద్వారా ఉత్పత్తయిన విద్యుత్ సరఫరాకు ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో టవర్ లైన్ నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. మున్సిపల్ శాఖకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించే అంగీకారంతోనే ఈ పనులు సాగుతున్నాయన్నారు. పడగొట్టిన ప్రహరీని మళ్లీ నిర్మిస్తామన్నారు. ఈ టవర్ లైన్ జూలూరుపాడు స్టేషన్‌కు అనుసంధానంగా ఉంటుందన్నారు.



నిర్మాణంలో టవర్‌పిల్లర్



పిల్లర్ గోతిలో పైపులైన్ దృశ్యం

ఆంధ్రజ్యోతి ఇల్లెందు
13
బుధవారం 9 ఆగస్టు 2017

నేడు టీ-మాస్ రౌండ్‌టేబుల్ సమావేశం

ఇల్లెందుటౌన్: సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక టీ-మాస్ రౌండ్ టేబుల్ సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు ఫోరం జిల్లా నాయకులు దేవులపల్లి యాకయ్య తెలిపారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూపెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో ఉదయం 10 గంటలకు సమావేశం జరుగుతుందని జయప్రదం చేయాలని కోరారు.

ఇల్లెందు సినిమాలు

కళాంజలి	- ఫిదా
లలిత్ కళామందిర్	- గౌతమ్‌నంద
శ్రీ సీతారామ	- వాసుకి

మధుపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, జే. సీతారామయ్య డిమాండ్

ఇల్లెందుటౌన్: న్యూడెమోక్రసీ రీజినల్ కమిటీ కార్యదర్శి మధుపై నమోదు చేసిన ఉపా, రాజద్రోహం తదితర అక్రమ కేసులను ఎత్తివేయాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, జే. సీతారామయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఎన్డీ ఆధ్వర్యంలో ఇల్లెందు పట్టణంలో కేసులు ఎత్తివేయాలని ప్రదర్శన, అనంతరం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ శక్తుల త్యాగాల పునాదులపై అధికార భోగాలు అనుభవిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల పక్షాన పోరాడుతున్న ఉద్యమ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకపోగా గత 40 సంవత్సరాలుగా గిరిజనులు, పేదలు సాగుచేసుకుంటున్న పోడు భూములు అధికారం పేరుతో గుంజుకుంటుందన్నారు. పారిశ్రామిక కారిడార్ కోసం


ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

కాలుష్యం వెదజల్లే కార్పొరేట్ కంపెనీలకు వేల ఎకరాల పంట భూములను కట్టబెట్టడం దుర్మార్గమన్నారు. వీటిపై పోరాడుతున్న మధును అరెస్ట్ చేసి అక్రమ కేసులు పెట్టి జైల్లో నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు నాయిని రాజు, తుపాకుల నాగేశ్వర్‌రావు, గండి యాదగిరి, అజ్మీర బిచ్చ, ఏ. కిరణ్, వై. సావిత్రి, డీ. ప్రసాద్ కిన్నెర నర్సయ్య, అజయ్, సారంగపాణి పాల్గొన్నారు.

లక్ష్యం నీరుగారుతోంది..!

- తూతూ మంత్రంగా రెవెన్యూ సభలు
- ప్రచార లోపంతో రైతుల గైర్హాజరు
- అధికారుల తీరుపై ఆగ్రహం

ఇల్లెందురూరల్: భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామసభలకు స్పందన కరువైంది. రెవెన్యూ అధికారులు ముందుస్తుగా ప్రచారం నిర్వహించకపోవడంతో మంగళవారం మండలంలో జరిగిన గ్రామసభలు రైతులు లేక వెలవెలబోయాయి. ఇల్లెందు మండలంలో సుదిమళ్ల, రొంపేడ్, చల్లసముద్రం గ్రామపంచాయతీల్లో మంగళవారం జరిగిన రెవెన్యూ గ్రామసభలకు పట్టుమని 10మంది రైతులు సైతం హాజరుకాలేదు. ముందస్తుగా సమాచారం ఇవ్వకపోవడంతో గ్రామసభలకు ఎవరూ హాజరు కాలేదని స్థానిక ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు, పట్టాదార్ పాస్‌పుస్తకాల దరఖాస్తులు, వారసత్వ పట్టాలు, పహణీల్లో పేర్లు లేకుండా ఏళ్లుగా సాగుచేస్తూన్న అనేక మంది రైతుల సమస్యలను రెవెన్యూ గ్రామసభల్లోనే అధికారులు పరిష్కరించాల్సి ఉంది. ప్రచారం లోపంవల్ల లక్ష్యం నీరుగారుతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుదిమళ్ళ పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభకు స్థానిక తహసీల్దార్ శ్రీనివాసులు హాజరు కాగా.. రైతులు పదుల సంఖ్యలో హాజరయ్యారు. పంచాయతీలోని పలువురు రైతులు గ్రామసభ విషయం తెలియదని వాపోయారు.

అప్పటికప్పుడు ప్రచారం..!

రొంపేడ్, చల్లసముద్రం పంచాయతీల్లో జరిగిన గ్రామసభకు రైతులు తక్కువ సంఖ్యలో హాజరవ్వడంతో రెవెన్యూ అధికారులు అప్పటికప్పుడు గ్రామాల్లోకి వెళ్లి రైతులు గ్రామసభకు స్థానిక నాయకులను అభ్యర్థించారు. ముందస్తు సమాచారం లేదని, వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారని వారు తెలిపారు. మంచి లక్ష్యం అధికారుల తీరు మూలంగా అబాసుపాలవుతుం


సభలో వివరాలు తెలుసుకుంటున్న తహసీల్దార్ శ్రీనివాసులు

దని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఎన్నో ఏళ్లుగా పేరుకు పోయిన భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామ సభల గురించి విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ప్రజాప్రతినిధులు, రైతులు, పార్టీల నాయకులు కోరుతున్నారు.

'హరిత రాష్ట్రమే ప్రభుత్వ లక్ష్యం'

ఇల్లెందురూరల్: హరిత తెలంగాణ సాధనే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. మండల పరిధిలోని మోదుగుల గూడెం గ్రామంలోని ముస్లిం మదర్సాలో మంగళవారం హరితహారంలో భాగంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్, టీఆర్ఎస్ జిల్లా నాయకులు మడతవెంకట్‌గౌడ్ తదితరులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ సబ్బండవర్ణాలందరూ హరితహారంలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో సుదిమళ్ళ సర్పంచ్ చీమల నాగరత్నమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ తాటిభిక్షం, కనకగాల పేరయ్య, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, గణేష్, రాము, జానీ, మాధవరావు, సదానందం, ధనుంజయ్, నాగరాజు, మౌలానా


మొక్క నాటుతున్న ఎమ్మెల్యే

ఇనాయితుల్లా, హపీజ్ ఇబ్రహీం, ఆఖిల్‌సాహెబ్, అమానతుల్ల, సలీం పాల్గొన్నారు.

హమాలీల చట్టాన్ని రూపొందించాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్

ఇల్లెందుటౌన్: హమాలీలకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర చట్టాన్ని రూపొందించి కనీస వేతనాలు అందించి పనిభద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నరాటి ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐటీయూసీ అనుబంధ హమాలీ వర్కర్స్ యూనియన్, ఇల్లెందు పట్టణ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీలకు ఆరోగ్య, ఆహార భద్రత అందించాలన్నారు. ప్రభుత్వం హమాలీల పట్లనిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతుందన్నారు. సివిల్ సప్లై విభాగంలో పనిచేస్తున్నవారికి ఎలాంటి హక్కులు కల్పించడంలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం బియ్యం మాత్రమే పంపిణీ


మాట్లాడుతున్న ప్రసాద్

చేస్తుందని, ఇతర రాష్ట్రాల్లో 26 వస్తువులను ప్రజాపంపిణీ ద్వారా సరఫరా చేస్తున్నాయని వెల్లడించారు. మహాసభలో సీపీఐ జిల్లా నాయకులు ఏపూరి బ్రహ్మాం, మునిసిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాసరావు, కే. సారయ్య, బోళ్ల సూర్యం, దేవరకొండ శంకర్, బందం నాగయ్య, శంషుద్దీన్, సదానందం, వెంకటస్వామి, వీరన్న, బోయిన మల్లయ్య, గూళ్ళ కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

'దొడ్ల' నిర్మాణం వేగవంతం చేయాలి

● సెర్ప్ ఏపీడీ జయశ్రీ

ఇల్లెందురూరల్: మండలంలో మరుగు దొడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్(ఏపీడీ) జయశ్రీ కోరారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఇల్లెందు డివిజన్‌స్థాయి ఐకేపీ ఏపీఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరుగుదొడ్లు లేని కుటుంబాలను గుర్తించి మరుగుదొడ్లు నిర్మించుకునే విధంగా చైతన్యం చేయాలని కోరారు. నిలిచిపోయిన మరుగుదొడ్లను త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అదే విధంగా స్త్రీనిధి ద్వారా మహిళా సంఘాలకు రుణాలను అందించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను రికవరీ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఎం దుర్గారావు, రామకృష్ణ పాల్గొన్నారు.

'సీపీఎస్' రద్దు చేయాలని తహసీల్దార్‌కు వినతి

ఇల్లెందురూరల్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్) విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉపాధ్యాయుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ శ్రీనివాసులకు వినతిపత్రం అందించారు. నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ వల్ల ఉద్యోగులకు నష్టం వాటిల్లుతుందన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు సాదినేని పూర్ణచందర్‌రావు, ఆంటోని, సరళ, నాగు, రాందాస్, వెంకటేశ్వర్లు, జయరాజ్ పాల్గొన్నారు.

భారీ వర్షం

టేకులపల్లిలో నిండిన చెరువులు
అన్నదాతల హర్షం

టేకులపల్లి: మండలంలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చెరువులు, కుంటలు నిండాయి. మండలంలో బోడు ఏజన్సీ ప్రాంతంలోని రామచంద్రునిపేట పారికలవాగు చెరువు జలకళతో కళకళలాడుతోంది. వర్షానికి చెరువు అలుగు పోయడంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పారికలవాగు చెరువు అలుగుపోస్తేనే రైతులు నాట్లు నిర్వహణ


జలకళతో పారికలవాగు చెరువు

మొదలు చేస్తారు. ఈ చెరువు కింద రామచంద్రునిపేట, బోడు, మురుట్ల, కొప్పురాయి, మోదుగులగూడెం గ్రామాలకు చెందిన సుమారు 700ఎకరాల విస్తీర్ణంలో సాగు జరుగుతుందని రైతులు పేర్కొన్నారు.

'21ఇంక్లైన్ మనుగడ పెంపొందించాలి'

ఇల్లెందుటౌన్: సింగరేణి ఇల్లెందు ఏరియా 21ఇంక్లైన్ మనుగడను పెంచేందుకు యాజమాన్యం కృషి చేయాలని రాష్ట్రీయ కాలరీస్ మజ్దూర్‌సంఘ్ ఇల్లెందు డివిజన్ అధ్యక్షులు శానంరంగారావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 21 ఇంక్లైన్‌ను కొనసాగిస్తామని ప్రకటించిన యాజమాన్యం పనిచేస్తున్న కార్మికులను ఇతర ఏరియాలకు బదిలీ చేసేందుకు రంగం సిద్దం చేస్తుందన్నారు. 21 ఇంక్లైన్‌లో ప్రతి నెలలో 10 నుంచి 15 మంది కార్మికులు పదవీ విరమణ పొందుతున్నారని పనిచేసే కార్మికుల సంఖ్య తగ్గిపోతున్నప్పటికీ యాజమాన్యం కార్మికులను తిరిగిఎందుకు తీసుకు రావడంలేదని ప్రశ్నించారు.

టేకులపల్లి సర్పంచ్‌కు పాముకాటు


పార్వతీని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

టేకులపల్లి: మండలంలోని టేకులపల్లి సర్పంచ్ ఇస్లావతు పార్వతీ మంగళవారం పాముకాటుకు గురై అస్వస్థతకు లోనయింది. సర్పంచ్ తన పొలం వద్ద పనులు చేస్తుండగా పాము కాలుపై కాటు వేసింది. కుటుంబ సభ్యులు కొత్తగూడెం ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్సలు చేస్తున్నారు. విషయం తెలిసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆస్పత్రికి చేరుకొని ఆమెను పరామర్శించారు. ఎటువంటి ప్రమాదం లేదని డాక్టర్లు తెలపినట్టు ఆమె భర్త మాజీ సర్పంచ్ ఇస్లావతు రెడ్యానాయక్ తెలిపారు.

'తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించాలి'

ఇల్లెందురూరల్: తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించాలని సేవాలాల్‌సేన మండల అధ్యక్షుడు లాకావత్ మోతిలాల్‌నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఘసివాగుతండాలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు తండాలను పంచాయతీలుగా గుర్తిస్తామని హామీఇచ్చి ప్రభుత్వం తాత్సారం చేయడం తగదన్నారు. తీజ్ పండుగను ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. ఈ సమా


మాట్లాడుతున్న మోతిలాల్‌నాయక్

వేశంలో బోడరమేష్, మంగిలాల్, కిషన్, సక్రు, వీరు తదితరులు పాల్గొన్నారు.

'తల్లి పాలతోనే బిడ్డలకు ఆరోగ్యం'

జూలూరుపాడు: డబ్బా పాలను బిడ్డలకు అందించడం ద్వారా అనారోగ్యం బారీన పడే అవకాశాలు అధికంగా ఉన్నాయని, దానిని దృష్టిలో ఉంచుకొని చిన్నారులకు తల్లి పాలను అందించాలని తద్వారా వారు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని ఐసీడీఎస్ జూలూరుపాడు సెక్టార్ సూపర్‌వైజర్ నాగమణి తెలిపారు. మంగళవారం వెంగన్నపాలెంలోని అంగన్‌వాడీ-1 కేంద్రంలో రక్షాబంధన్ వేడుక నిర్వహించారు. ఐసీడీఎస్ సిబ్బంది గ్రామాల్లో పర్యటించి బాలింతలకు, గర్భిణిలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ఆరు నెలల వరకు బిడ్డలకు తల్లిపాలనే అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మణి; నాగమణి తదితరులు పాల్గొన్నారు.